

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

బుధవారం 11-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 293 రూ॥ 6.00




# దళితుల భూములకు దారేది?
















చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## అంజనా టౌన్‌షిప్ మూసేసిన దారి.

## జమ్మికుంటలో జగజ్జంత్రి భూ మాయాజాలం!

- దారి మూసి అంజనా అక్రమ దందా!
- దారి మూసి.. వరినాట్లేసి..

## అంజనా టౌన్ షిప్ కబ్జా కహాని!





- అధికారులకు పట్టదు.. దళితుల గోడు వినరు?
- లోకా యుక్త ఆదేశాలు పాటించరు?
- మీడియాలో వార్తలు వస్తే నాలుగు రోజులు హడావుడి!
- అధికారులు వచ్చి హద్దులు పాతేస్తారు?
- యధావిధిగా నాలుగు రోజులకు వెంచర్ నిర్వాహకులు తొలగిస్తారు?
- అదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతారు?
- ప్రాణాలు తీస్తామని హెచ్చరిస్తుంటారు?
- దళితులకు న్యాయం చేసేదేవరు?
- రాజకీయ ముసుగులో అక్రమ దందా చేస్తుంటే అధికారులుచోద్యం చూస్తున్నారు?
- మూడేళ్లుగా అధికారులు పదే పదే హద్దులు పాతుతున్నారు?
- హద్దులు తొలగించిన వారి మీద కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు?
- ఎవరు ఎవరితో కుమ్మక్కు అవుతున్నారు?
- అంజనా టౌన్ షిప్ కు అనుమతి 9 ఎకరాల, 30 గుంటలు మాత్రమే.
- సర్వే నంబర్లు 94, 95,100 లో మాత్రమే అనుమతి వుంది?
- 103 సర్వే నంబర్ భూమిని టౌన్ షిప్ లో కలిపేసుకున్నారు?
- ప్లాట్లు చేసి అమ్మేసుకున్నారు.. దారి మూసి భూ దోపిడీ చేశారు?
- అందులో గ్రామ నక్షా బాట వుంది.
- అమాయకులను మోసం చేసి అంటగట్టారు!
- అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదు!
- తూ తూ మంత్రంగా ప్రకటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారు!





హైదరాబాద్, నేటిధాత్రి:
నమ్మకం ముసుగులో నాటకాలు, అమ్మకం ముసుగులో అరాచకాలు బాగా అలవాటు చేసుకుంటున్నారు. రియల్ వ్యాపారమంటేనే మోసం అని రుజువు చేస్తున్నారు. రాజకీయ నాయకులు మరీ దిగజారిపోతున్నారు. అక్రమ సంపాదనలకు తెగబడుతున్నారు. ఓ వైపు ప్రజా ప్రతినిధులై సేవ చేస్తామంటారు. ప్రజలకు కష్టం రాకుండా పాలిస్తామంటారు. కాని ప్రజలను వంచించే మోసాలు చేస్తున్నారు. రియల్ వ్యాపారాలు మొదలు పెట్టి జనానికే కుచ్చు టోపి పెడుతున్నారు. పైసా పైసా కూడబెట్టుకొని సొంతింటి కల


12 లో






## మేడ్చల్ మల్కాజిగిరి సమర్పించు, ఉమా గౌరీ క్రియేషన్స్

# “సినిమా నాది పెట్టుబడి నీది”?

## ఉమాగౌరీ..లంచాలే గురి?

## ఆమె డాక్టర్.. ఆయన ప్రొడ్యూసర్

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అవినీతి తిమింగలం?

- సినిమా తియ్యాలంటే ఆ మాత్రం వసూళ్లు తప్పని సరి?
- పుర్రెకో బుద్ది జిహ్వాకో రుచి!





- నేను సినిమా తియ్యాలే.. మీరు లంచాలియ్యాలే!
- వైద్య ఆరోగ్య శాఖలో జిల్లా ఉన్నతాధికారి!
- ఆసుపత్రులకు ఫోన్ చెయ్యాలే.. అనుచరులను పంపాలే!
- మేడ్చల్.. మల్కాజిగిరి ఆమె చేతుల్లో వుంది మరి!
- సినిమా తీయాలంటే పెట్టుబడి కావాలి?
- కోట్లలో పెట్టుబడి పెట్టి సినిమా తీయాలి!
- ఆమె ఎంత చెబితే అంత ముట్ట చెప్పాలే?
- ఆమె అనుచరులు అడిగినంత ఇవ్వాల్సిందే?
- అడిగినంత లంచం ఇవ్వకుంటే ఆసుపత్రి మూసేస్తాం!
- మేడ్చల్.. మల్కాజిగిరి జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి భారీగా వసూళ్లు?

మీ “నేటిధాత్రి”లో ఎక్స్‌క్లూసివ్ స్టోరీ.... త్వరలో

# ఆంధ్రప్రదేశ్‌లో నూతన జనాభా విధానం

## ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- పిల్లలున్నా లేకున్నా ఓల్డేజీ హోమ్‌లు ఎలాగూ తప్పవన్న భావన
- దేశానికి తీవ్ర నష్టమని భావించని యువత
- యువతో ఆలోచనా ధోరణుల్లో మార్పు
- దీన్ని గుర్తించిన ప్రభుత్వం ముందు జాగ్రత చర్యే ఈ జనాభా విధానం
- 1.5శాతంకు తగ్గిపోయిన జననాల రేటు
- 1993లో సుమారు 3శాతం వున్న జననాల రేటు
- సోలో బ్రతుకే సో బెటరంటున్న యువతరం
- రిటైర్మెంట్ ప్లాన్‌గా పిల్లలను భావించని యువత
- ఆర్థిక భద్రత వుంటే అన్నీ సమకూరుతాయన్న భావన
- పిల్లల వల్ల స్వేచ్ఛ కోల్పోతామన్న అభిప్రాయం

హైదరాబాద్, నేటిధాత్రి:
జనాభా క్రమంగా తగ్గిపోతుండటంతో రాబోయే కాలంలో జనాభా పరంగా ఉత్పన్నమయ్యే సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో నూతన జనాభా విధానం–2026 పేరుతో అమల్లోకి తెచ్చింది. ఇది ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. 1993 ప్రాంతంలో జననాల రేటు సుమారు 3 వుండగా ఇప్పుడు 1.5కు పడిపోవడంతో ప్రభుత్వం ఒక్కసారి మేల్కొంది. దీని ఫలితమే నూతన జనాభా విధాన రూపకల్పన! అదీకాకుండా బాగా పెరిగిన వైద్య సదుపాయాల కారణంగా వృద్ధుల జనాభా వేగంగా పెరుగుతోంది. 2047 నాటికి రాష్ట్రంలో వీరి జనాభా ఏకంగా 23%కు చేరే అవకాశముందన్న అంచనా నేపథ్యం కూడా ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించడానికి కారణం! మనం ఇప్పటివరకు “చిన్న కుటుంబం చింతలేని కుటుంబం” అనే నినాదంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని మాత్రమే చూశాం. ఇప్పుడు “పిల్లల్ని కనండి” అనే నినాదాన్ని చూస్తున్నాం. కాలాన్ని బట్టి అవసరాలు మారుతాయి. ఒకప్పుడు అవసరమనుకున్నది ఇప్పుడు అవసరం కాకపోవచ్చు. ఇదే పరిణామ క్రమం. తగ్గిపోతున్న సంతానోత్పత్తిని మళ్లీ గాట్లో పెట్టడమే ప్రభుత్వం లక్ష్యం. ప్రస్తుత తరం ఎదుర్కొంటున్న వత్తిళ్లతో పాటు, స్త్రీ పురుషుల్లో పెరిగిన ఆర్థిక స్వాతంత్ర్యం, సోలో బతుకే సో బెటరు అనే అభిప్రాయాలు బలంగా నాటుకుపోవడం, లేటు వివాహాలు వంటివి ప్రస్తుత తరం ఆలోచనా ధోరణిలో మార్పులకు ప్రధాన కారణం.

ఈ సామాజిక మార్పులను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వం యువతను వివాహాలు, పునరుత్పత్తి దిశగా ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమల్లోకి తెస్తోంది. ఇందుకోసం తగిన ప్రోత్సాహకాలను కూడా ప్రకటించడం విశేషం. కుటుంబంలో రెండు లేదా మూడో బిడ్డ పుడితే పోషణ, శిక్షసురక్ష పేరుతో కొన్ని ప్రయోజనాలను కల్పిస్తుంది. మొదటిది రెండు లేదా మూడో బిడ్డ పుట్టగా నే రూ.25వేల నగదు సహాయం అందిస్తుంది. మూడోబిడ్డ పుడితే మొదటి ఐదేళ్ల వరకు నెలకు రూ.వెయ్యి చొప్పున పోషకాహార అలవెన్స్‌ను చెల్లిస్తుంది. మూడో బిడ్డకు 18 సంవత్సరాలు వచ్చే వరకు ఉచిత విద్యను అందిస్తుంది. మూడోబిడ్డను కన్న తల్లికి వేతనంతో కూడిన 12 నెలల సెలవును, భర్తకు రెండు నెలల సెలవును ఇస్తారు. ఇప్పటి వరకు అమల్లో వున్న ఇద్దరు బిడ్డల కంటే ఎక్కువ సంతానం కలిగిన దంపతులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసే అర్హత వుండేది కాదు. ఈ నిబంధనను ప్రభుత్వం తొలగిస్తుంది.

మొత్తం ఐదు మూల స్తంభాలపై ఈ పథకం అమలు జరుగనుంది. మొదటిది “మాతృత్వం” కింద తల్లుల ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి సారించి, ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత లేదా రాయితీతో కూడిన ఐవీఎఫ్ సేవలు అందిస్తారు. రెండవది “శక్తి” కింద మహిళల ఉపాధిని 31% నుంచి 59%కు పెంచనున్నది. మూడవది “క్షేమ” కింద వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వ్యవస్థలతో పాటు “సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ” ద్వారా రిటైర్డ్ నిపుణుల సేవలు వాడుకోవడం. నాల్గవది “నైపుణ్యం” కింద యువతకు, శిశు సంరక్షణ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం. ఐదవది “సంజీవని” కింద రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక డిజిటల్ వైద్యసేవలను అందుబాటులోకి తీసుకురావడం. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయనుంది. ప్రస్తుత జనాభా పోకడలే కొనసాగితే రాబోయే కాలంలో యువత జనాభా బాగా తగ్గిపోయి, ఉత్పత్తి అవకాశాలు గణనీయంగా పడిపోవడం ఖాయం. ఇది రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇప్పటికే యూరప్ దే శాలు, రష్యా, చైనా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు పెరిగిన వృద్ధుల జనాభా, తగ్గిన యువత జనాభాతో ఉత్పత్తి సామర్థ్యం పడిపోయి ఉత్పత్తి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇదే పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో రాకూడదన్న ఉద్దేశంతో చంద్రబాబు ప్రభుత్వం ముందుగా ఆలోచించి ఈ నిర్ణయం తీసుకోవడం ఎంతో వివేచనతో కూడిన ముందడుగుగా చెప్పవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమల్లోకి తెస్తున్న ఈ సమగ్ర ఆరోగ్య విధానాన్ని కేవలం నగదు ప్రోత్సా హకానికే పరిమితం చేయకుండా, ఆరోగ్య సంరక్షణ సేవలందిస్తోంది. ప్రభుత్వ–ప్రైవేటు విధా నంలో మహిళలకు సంతాన సాఫల్య సేవలు (ఐవీఎఫ్) అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించేందుకు “మాతృత్వ సెంటర్స్ ఫర్ ఎక్సలెన్స్”లను ఏర్పాటు చేస్తారు. సిజేరియన్ ఆపరేషన్లను నివారించి, సహజ ప్రసవాలను ప్రోత్సహించడం వీటి ఏర్పాటు ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం రాష్ట్రంలో టీనేజర్ల గర్భధారణ రేటు 8.8%గా వుంది. దీన్ని 3%కంటే తగ్గించేందుకు చర్యలు తీసుకుంటారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి మెరుగైన వైద్యం అందించడానికి డిజిటల్ టెక్నాలజీని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వస్తున్నది. దీనికింద రాష్ట్రంలోనిఆరుకోట్ల మంది ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తారు. వీటితో పాటు “సార్వత్రిక ఆరోగ్య బీ మా”ను ప్రభుత్వం అందరికీ అందుబాటులోకి తీసుకురానుంది. దీనికింద రూ.25 లక్షల వరకు ప్రతి ఒక్కరికి ఉచిత వైద్యం అందుతుంది. ఇక ఆదాయంతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి రూ.2.5లక్షల ఆరోగ్య బీమా కల్పించేలా ప్రణాళికలను ప్రభుత్వం రూపొందించింది. అంతే కాదు ఆసుపత్రిలో చేరిన ఆరుగంటల్లోగా అనుమతులు వచ్చేలా ప్రణాళికలను రూపొందించారు. వృద్ధుల సంరక్షణ కింద ప్రతి జిల్లాలో వృద్ధులకోసం ప్రత్యేక వార్డులు, నెలకు రెండుసార్లు క మ్యూనిటీ సెంటర్లలో ప్రత్యేక క్లినిక్‌లను నిర్వహిస్తారు. ప్రతి 50 మంది పిల్లలకు ఒక చైల్డ్ కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొబైల్ క్లినిక్‌లను ఏర్పాటు చేసి 175 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రెండు వారాలపాటు ప్రత్యేక మెడికల్ క్యాంపులను నిర్వహిస్తారు.

యువతలో వివాహాల పట్ల నిరాసక్తత, పునరుత్పత్తిపై పట్టింపు లేకపోవడం, జనాభాశాస్త్రంపై అవగాహన లేకపోయిన నేపథ్యమే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకోవడానికి ప్రధాన కారణం. ఇది కాకుండా జీవన వ్యయం బాగా పెరిగిపోయింది. ఒక్క పిల్ల/పిల్లవాడిని పెంచడం తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారింది. కేవలం పురుడు పోయడానికి కూడా ప్రైవేటు ఆసుపత్రు ల్లో ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. నాణ్యమైన చదువు, వైద్యం సంతానానికి అందించలే మోనన్న భయం నేటి యువతలో బాగా నాటుకుపోయింది. అందువల్లనే దంపతులు సంతానం విషయంలో వెనుకడుగు వేస్తున్నారన్న సంగతి ప్రభుత్వం అర్థం చేసుకోవడం వల్లనే ఉచిత విద్య,నాణ్యమైన వైద్యసేవలకు ప్రాధాన్యమిస్తోంది. దీనికి తోడు విద్యావంతులైన యువత తమ కెరీర్ పై ప్రధానంగా దృష్టి పెడుతున్నారు. మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలన్న లక్ష్యంతో ముందుకెళుతు న్న వీరు 30 సంవత్సరాలు దాటేవరకు పెళ్లి ఊసెత్తడం లేదు. ముఖ్యంగా మహిళల్లో ఈ ట్రెండ్ బాగా కనిపిస్తోంది. పిల్లలు పుడితే తాము పూర్తిగా స్వేచ్ఛను కోల్పోతామన్న భావన కూడా యువతను పునరుత్పత్తి వైపునకు దృష్టి సారించనీయడంలేదు. ప్రయాణాలు చేయడం, వ్యక్తిగత ఇష్టాలను నెరవేర్చుకోవడం పిల్లల వల్ల సాధ్యం కాదన్న ఉద్దేశం కూడా సంతానమంటే పెద్దగా పట్టింపు లేకపోవడానికి మరో కారణం. వీటికి తోడు ఉద్యోగాల్లో స్థిరత్వం సాధించేవరకు పెళ్ళిళ్ల చే సుకోకపోవడంతో, పునరుత్పాదక వయస్సు దాటిపోతోంది. ఫలితంగా పిల్లలు పుట్టే అవకాశాలుతగ్గిపోతున్నాయి.

పైతరాల్లో ఉమ్మడి కుటుంబాలుండేవి. ఇప్పుడు ఒంటరి కుటుంబాలు పెరిగిపోవడంతో, పిల్లల్ని చూసుకోవడానికి పెద్దలు వుండటంలేదు. దీంతో భార్యాభర్తలు ఉద్యోగస్థులైతే, పిల్లల పెంపకం పెను సవాలుగా మారుతోంది. దీనికి తోడు, ఆధునిక జీవన విధాన శైలి, సరైన ఆహారపు అల వాట్లు లేకపోవడం, పని ఒత్తిడి, కాలుష్యం వంటివి యువతలో సంతాన లేమికి కారణమవుతు న్నాయి. ప్రస్తుతం ఉద్యోగాలు తీవ్ర ఒత్తిడితో వుండటం వల్ల ఎవరూ పెద్దగా వివాహాలవైపు మొగ్గు చూపడంలేదు. పై తరాల్లో తమకు వృద్ధాప్యంలో సంతానం అండ వుంటుందని భావించేవా రు. కానీ నేటితరం వృద్ధాప్యం కంటే జీవన ప్రమాణాలకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తోంది. అంతేకాదు నేడు చాలా మంది వృద్ధులు తమ పిల్లలున్నా, ఒంటరిగానే వృద్ధాశ్రమాల్లో గడుపుతుండటాన్ని నేటి తరం బాగా గమనిస్తోంది. సంతానమున్నా లేకున్నా ఓల్డేజీ హోమ్ ఎలాగూ తప్పదు కనుక, పిల్లల లంపటం ఎందుకు, స్వేచ్ఛకు అడ్డంకి అని యువత భావిస్తోంది. అదీకాకుండా చాలా కుటుంబాల్లో పిల్లలు ఉద్యోగాల రీత్యా విదేశాలకు వెళుతున్నారు. ఫలితంగా తల్లిదండ్రులు ఒంటరిగానే వుండాల్సి వస్తోంది.

పాతతరం పిల్లల్ని “రిటైర్‌మెంట్ ప్లాన్”గా పరిగణిస్తే, ఇప్పటి తరం పిల్లలపై ఆధారపడటం కంటే డబ్బు సంపాదించి రిటైర్మెంట్ ఫండ్స్, హెల్త్ ఇన్సూరెన్స్, పెన్షన్ స్కీమ్‌లను ఏర్పాటు చేసుకుం టే వృద్ధాప్యంలో గౌరవంగా బతకొచ్చని గట్టిగా నమ్ముతున్నారు. తగినంత డబ్బు వుంటే ఆధునిక సౌకర్యాలున్న వృద్ధాశ్రమాల్లో మెరుగైన సదుపాయాలు పొందవచ్చన్న అభిప్రాయం బలంగా నాటుకుపోయింది. మూడు దశాబ్దాల తర్వాతి సమస్యలకంటే, వర్తమాన సవాళ్లకే నేటి యువత ప్రాధాన్యతనిస్తోంది. పిల్లల సంఖ్యను పెంచి వృద్ధాప్య ప్రణాళిక వేసుకునేదానికంటే, ఒక్క బిడ్డ ను కని వారికి నాణ్యమైన జీవితాన్ని అత్యున్నత ప్రమాణాలతో ఇవ్వడం లేదా పిల్లలు లేకుండా మంచి జీవితాన్ని గడపడం ఉత్తమమని నేటి యువత భావిస్తోంది. మొత్తమీద చెప్పాలంటే పిల్లల ద్వారా భద్రత కంటే ఆర్థిక సమృద్ధి ద్వారా భద్రతను నేటి యువత కోరుకుంటోంది.

## జర్నలిస్టులపై దాడి అమానుషం

- టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ సంఘీభావం
- టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల అధ్యక్షుడు రాజు ఆగ్రహం



చేవెళ్ల, నేటిధాత్రి :
షాబాద్ మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు శివగళ్ల శేఖర్, నాగరగూడ నరేందర్‌లపై జరిగిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు చేగూరి రాజు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులపై భౌతిక దాడికి పాల్పడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టులు తలుచుకుని పెన్ డౌన్ చేస్తే ప్రభుత్వ యంత్రాంగం స్తంభించిపోతుందని, పాలకులకు ప్రజలకు మధ్య వారధిగా ఉండే వ్యవస్థకు విఘాతం కలిగించడం ఎవరికీ మంచిది కాదని హెచ్చరించారు. దాడికి గురైన జర్నలిస్టులకు సంఘం అండగా ఉంటుందని, నిందితులకు శిక్ష పడే వరకు పోరాడుతామని రాజు స్పష్టం చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

### జాగృతి కార్యాలయంలో నిరవధిక నిరాహార దీక్ష కొనసాగింపు : కవిత

హైదరాబాద్ / బంజారాహిల్స్, నేటిధాత్రి:
వెలుగుమట్లలో కూల్చివేసిన ఇళ్ల స్థానంలోనే కొత్త ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి నేత కవిత నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కేంద్ర కార్యాలయంలో ఆమె దీక్ష కొనసాగుతోంది. సోమవారం రాత్రి ఖమ్మంలో నిరాహార దీక్ష ప్రారంభించిన కవితను మంగళవారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం జాగృతి కార్యాలయంలోనే ఆమె దీక్ష కొనసాగిస్తున్నారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ వెలుగుమట్లలో భూదాన్ భూమిలో నివసిస్తున్న పేదల ఇళ్లను అర్ధరాత్రి బుల్డోజర్లతో కూల్చివేయడం అమానుషమని విమర్శించారు. టెన్త్, ఇంటర్ పరీక్షల సమయంలో 750 ఇళ్లను కూల్చివేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

వెలుగుమట్లలో మొత్తం 62 ఎకరాల భూదాన్ భూమి ఉందని, పేదలకు ఇచ్చిన భూమిలో ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించిందని ఆరోపించారు. భూముల విలువ పెరగడంతో పేదల ఇళ్లను కూల్చి ఆ భూమిని పెద్దలకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. బాధితులను అంబేద్కర్ భవన్‌లో ఉంచారని, అక్కడ పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. బాధితులకు కనీసం భోజనం కూడా అందించకుండా దాతలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. భూదాన్ భూమిలో ఉన్న ఇళ్లను ఎందుకు కూల్చేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. భూదాన్ బోర్డు ఇచ్చిన భూములకు పట్టాలు కూడా ఇచ్చారని, జీవో 58 కింద రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. రాజ్యాంగం గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు ఈ అంశంపై ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఇండిపెండెంట్ జ్యూడిషియల్ ఎంక్వైరీ ఏర్పాటు చేసి నిజాలు వెలికితీయాలని కోరారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు అదే స్థలంలో ఇళ్లు కట్టించి ఇవ్వాలని, అప్పటి వరకు తన నిరాహార దీక్ష కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

## గిరిజనులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలి

హైదరాబాద్, నేటిధాత్రి:
రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇవాళ(మంగళవారం) వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధికి నిధుల మంజూరుపై సమీక్షించారు. తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలి' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది. డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

## మనబడి పిలుస్తుంది శీర్షికకు స్పందించి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, స్కేల్, పెన్స్, పండ్ల పంపిణీ



వర్ధన్నపేట, నేటిధాత్రి:
జడ్పీహెచ్ఎస్ ల్యాబర్తి ఉన్నత పాఠశాలలో కీ.శే, చిదుముల గట్టయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు , కుటుంబ సభ్యులు చిదుముల రవి, రేణుక, మణికంఠ, 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, రైటింగ్ పాడ్స్, స్కేల్, పెన్స్, మరియు విద్యార్థులందరికీ, పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రవి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు ఒక్కటే వజ్రాయుధమని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకొని వాటికి కృషి చేయాలని, ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసే, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, పాఠశాలలో విద్యార్థులపై ఉపాధ్యాయులు పెడుతున్న శ్రద్ధను ప్రశంసించి మనబడి పిలుస్తుంది కార్యక్రమం ద్వారా చేస్తున్న వినూత్న కార్యక్రమాలను గూర్చి ప్రస్తావిస్తూ పాఠశాలకు వెన్నుదన్నుగా ఉంటామని పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కొత్తగా గణపురం ఎస్ఐ బి అశోక్



గణపురం నేటిధాత్రి:
గణపురం మండలం కేంద్రానికి సబ్ ఇన్స్పెక్టర్గా బి అశోక్ నియమితులయ్యారు ప్రస్తుతం మొగుళ్లపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు గణపురానికి బదిలీ చేస్తూ రామగుండం సిఐ (ఐజి ఇంచార్జ్) మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు పరిపాలన కారణాలతో జరిగిన ఈ బదిలీల్లో భాగంగా గణపురం ఎస్ఐగా పనిచేస్తున్న రేఖ అశోక్ ను భూపాలపల్లి వి ఆర్ కు బదిలీ చేశారు నూతనంగా నియమితులైన ఈ అశోక్ త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు చేపట్టండి

## క్రమశిక్షణతోనే లక్ష్యాన్ని సాధించాలి

### సామాజికవేత్త, విద్యావేత్త చిర్ర యాకాంతం గౌడ్




కేసముద్రం/ నేటిధాత్రి:
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాంఆఫీసర్ డా. రమేష్ బాబు గుగులోతు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా సామాజికవేత్త విద్యావేత్త చిర్ర యాకాంతం గౌడ్ హాజరయ్యారు. యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు తమ విద్యను అభివృద్ధి చేసుకుంటూ స్వశక్తితో తన ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని
తల్లిదండ్రులను పూజిస్తూ,గురువులను గౌరవించాలని, చదువుతో పాటు సమాజ సమాజంలో జరుగుతున్నటువంటి రుగ్మతలను తెలుసుకొని సన్మార్గంలో ముందుకు నడవాలని ,పట్టుదలతో చదివి పది మందికి సేవ చేసే ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రముఖ సామాజికవేత్త,విద్యావేత్త, వివేకవర్ధిని కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రామంలో ఉండబడినటువంటి ప్రకృతి వనాన్ని సందర్శించి పరిసరాల పరిశుభ్రత చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆవరణంలో మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించి వారికి అక్షరాభ్యాసాన్ని చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మైసయ్య , ప్రవీణ్, రమాదేవి , రాజు, యాదగిరి, రవి, సలీం గారు, మంజుల, నాన్ టీచింగ్ వాళ్లు, గ్రామ వార్డు సభ్యులు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీలకు రూ.50 వేల కోట్లు కేటాయించాలి

### మెపా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల విజేందర్ ముదిరాజ్ డిమాండ్



హనుమకొండ, నేటిధాత్రి:
రాబోయే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల అభివృద్ధి కోసం రూ.50 వేల కోట్లను కేటాయించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల విజేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలు పెద్ద జనాభా కలిగిన వర్గం అయినప్పటికీ వారికి తగిన న్యాయం జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకపై జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు చేసి బీసీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు.
మార్చి 20న తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు రూ.50 వేల కోట్ల నిధులు కేటాయించాలని మెపా పిలుపు మేరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.
అలాగే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని, అట్రాసిటీ చట్టాన్ని బీసీ కులాలకు కూడా వర్తింపజేయాలని ఆయన కోరారు. కేంద్రంలో ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
బ్యాంకులతో సంబంధం లేకుండా బీసీలకు చెందిన చిన్న వ్యాపారులకు వ్యక్తిగత రుణంగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు.
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల పిల్లలకు ఉచిత విద్యను పూర్తిగా అమలు చేయాలని విజేందర్ ముదిరాజ్ కోరారు.

# గుట్టలో బిజెపి ధర్నా......



**యాదగిరిగుట్ట,నేటిధాత్రి:** యాదగిరిగుట్ట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ఆక్ట్ 1977 సెక్షన్.22 ఏ తీసుకురావడన్ని నిరసిస్తూ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ గతంలో బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వాలు కేవలం ప్లాట్ మాత్రమే కేటాయించడం జరిగింది కానీ వాటిలో ప్రజలు కష్టార్జితంతో ఇండ్లు నిర్మించుకోవడం జరిగింది. ఇట్టి ఇండ్లని వారు వారి అవసరార్థం అనగా ఆరోగ్యరిత్యా, పిల్లల వివాహాల కొరకు, పై చదువుల కొరకు అమ్ముకొని జీవనం కొనసాగించేవారు కానీ రిజిస్ట్రేషన్ ఆక్ట్ 1977 సెక్షన్ 22ఖ ప్రకారం అట్టి ఇండ్లని నిషేధ జాబితాలు పెట్టడం జరిగింది దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు యాదగిరిగుట్ట లోని బీసీ కాలనీ, ఇందిరా కాలనీ, ఎస్సీ కాలనీ, బేడ బుడగ జంగాల కాలనీలో కూడా ఈ విధమైనటువంటి నిషేధం ఉండడం వలన వారు ఇంటి క్రయవిక్రయాలు చేయలేకపోతున్నారు. కాబట్టి ఇట్టి ఆక్ట్ ని సవరించి ఈ చట్టం కింద గుర్తించబడినటువంటి 760 ఇండ్లని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బాధిత కుటుంబాలతో భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ రాజ్యం పేదల రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ ఆక్ట్ ద్వారా ప్రజలు మరింత ఇబ్బంది గురి చేస్తుందని వెంటనే ఇట్టి ఇండ్ల అన్నింటిని రెగ్యులరైజ్ చేయాలని భారత జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి ఇండ్లను ప్రభుత్వం కూల్చదు అని చెబుతున్నప్పటికీ కూడా గత వారం రోజుల క్రితం ఖమ్మంలో ఎటువంటి ఇంటిమేషన్ లేకుండా కోర్టు పోయే అవకాశం లేకుండా శని, ఆదివారాల్లో కూల్చివేతలు చేసి పాప మూటగట్టుకున్నారని, అందువలన ఇట్టి 760 ఇండ్ల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. ముగ్గురు మంత్రులు ఉన్నటువంటి ఖమ్మం జిల్లాలోనే ఆ విధంగా జరిగితే కేవలం ఒక ఎమ్మెల్యే ఇచ్చే భరోసా ఎంతవరకు నమ్మొచ్చు అని వారు ప్రశ్నించారు ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య గారు ఇప్పటికైనా మాయ మాటలు చెప్పడం ఆపాలి మీకు చేతన ఐతే రేపు పొద్దున సబ్ రిగస్టార్ ఆఫీస్ దగ్గరికి వచ్చి ఇవన్నీ రిజిస్టర్ చేయించాలి .బేషరతుగా ఇట్టి ఇండ్లని రెగ్యులరైజ్ చేసి క్రయ విక్రయాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బడా బాబులకు ఇచ్చినటువంటి వేల ఎకరాలు అన్యాక్రాంతమవుతుంటే పట్టించుకునే నాధుడు లేడు కానీ పేదల ఇళ్లకు మాత్రం అన్యాక్రాంతం కావొద్దు అని సాగు చెబుతూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం..



**తంగళ్ళపల్లి,నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. మా నాయకుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడితే సహించేది లేదని. ప్రజా పాలనను చూసి కేటీఆర్ కండ్లు.మండుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన కేటీఆర్ ను నమ్మే పరిస్థితి లేదని తప్పుడు సమాచారంతో లేనిపోని అబద్ధపు మాటలు మాట్లాడితే .ఊరు.కునే ప్రసక్తి లేదని. పక్కనున్న మీ నాయకులు చిట్టీలు అందిస్తే చదవడం తప్ప ఇక్కడ జరుగుతున్న విషయాలు మీకు ఏమి తెలుసునని. రైతులను ఆగం చేసి రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు .చేపట్టామంటూ చెప్పడం సిగ్గుచేటు అని. గత పది సంవత్సరాలు మీ పాలలో మీతో కానీ పనులు మేమే చేసి .చూపిస్తున్నామని. మేము.బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు .నిన్నటి సభలో. కేటీఆర్ అనడం అస్యాస్పదమ అని. కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీలో మారే ప్రసక్తి లేదని. బిఆర్ఎస్ పార్టీ.అధికారంలో ఉన్నప్పుడు. కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఎన్నో కేసులు పెట్టిన భయదేలేమని. గ్రామాభివృద్ధికి ఏం అవసరం ఉన్నా మా నాయకులు మాకు అండదండగా ఉంటున్నారని. పక్కపొంటి లీడర్లు చిటీలు అందిస్తే చదివే పద్ధతి కేటీఆర్ మానుకుంటే మంచిదని. అలాగే ఇందిరమ్మ కాలనీ గ్రామ సర్పంచ్ రచన మధుకర్ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అవి మానుకుంటే మంచిదని. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ వి ఆది శ్రీనివాస్ కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షుడు ప్రవీణ్ వారికి సహకారంతో సర్పంచ్గా గెలిచిన నేను గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నానని చావైనా బతుకైనా కాంగ్రెస్ పార్టీలో ఉంటాను తప్ప పార్టీ మారే ప్రసక్తే లేదని తప్పుడు సమాచారంతో లేనిపోని అబద్ధపు మాటలు మాట్లాడితే ఊరుకోమని. ప్రజా పాలనను చూసి కేటీఆర్ ఓర్వలేక .మండు.తున్నాయని. రాష్ట్రాన్ని .సిరిసిల్లను అన్ని రంగాల్లో ముంచిన వ్యక్తి నువ్వని. ప్రభుత్వం ఉన్నంతకాలం మరో సీఎంగా వెలిగిన.నీవు. సిరిసిల్ల నియోజకవర్గంలో. మిల్లు గాని . ఇతర సంబంధించిన ఏమైనా కావచ్చు .తీసుకపోవడం తప్ప చేసింది ఏమి లేదని అందులో నీవు నియోజకవర్గంలో ప్రజలను దృష్టిలో పెట్టుకొని. భవిష్యత్తు కొరకు ఒక్క ఇండస్ట్రీ అన్న నెల.కొల్పావ. నీవు నియోజవర్గ ప్రజలకు మేలు చేయాలని అనుకుంటే ఎంత. దీన్నిబట్టి నీవు ఏమిటి సిరిసిల్లకు ఏమి చేశావు అన్నది నీ విజ్ఞతకే వదిలేస్తున్నా.మని .ఇదిప్రజలందరికీ తెలుసునని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి పాత్రికేయుల సమావేశంలో. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్. సర్పంచులు గడ్డం రచన మధుకర్.గాదగోని.సాగర్. రెడ్డి మల్ల సదానందం. ఉప సర్పంచ్ సందీప్. ఇందిరానగర్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ శాఖ అధ్యక్షులు మర్కట్.కమిటీ డైరెక్టర్ ఎట్టి రెడ్డి శ్రీనివాస్ఆరపల్లి.బాలు. కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల భూపతి.మునిగల రాజు. నాయకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతు దీక్షకు మద్దతుగా బిజెపి ఆధ్వర్యంలో ధర్నా...




**తంగళ్ళపల్లి,నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం మానేరు బ్రిడ్జిపై రైతులు చేస్తున్న దీక్షకు మద్దతుగా బిజెపి ఆధ్వర్యంలో స్థానిక మానేరు బ్రిడ్జిపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిని గోపి. మాట్లాడుతూ గత పది రోజులుగా రైతులు .కాళేశ్వరం 11.వ .పాకేజీ కాల్వ పనులు పూర్తిచేయాలని పంటలకు నీరు అందించాలని ధర్నా చేస్తున్న రైతులను పట్టించుకోకపోవడం దుష్టకరమని తెలియజేస్తూ. మనకు అందుబాటులో ఉన్న ప్రాజెక్టు ద్వారా పక్క నియోజకవర్గాలకు నీరు తీసుకు.పోతుంటే మన స్థానిక ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని మన ప్రాజెక్టులో 20 టీఎంసీల నీటి సామర్థ్యం గల ప్రాజెక్టు మనకు అందుబాటులో ఉండగా. పక్క నియోజకవర్గంలోని రంగనాయక సాగర్ కు వాటి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మన కాలువ ద్వారానే మీరు తరలించుకుపోవడంతో మన స్థానిక సిరిసిల్ల ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ఇది చేసిన అది చేసినది ప్రగాధాలు చెప్పుకోవడం తప్ప రైతులకు చేసింది ఏమీ లేదని. అలాగే. కాళేశ్వరం .11.వ .ప్యాకేజీ.=ఇ.3-.ఎావీ-6.ఎా.వీ-4.. పనులు పూర్తిచేసి తంగళ్ళపల్లి.మండలలోని. గ్రామాలకు. అలాగే పెద్ద లింగాపూర్ జిల్లెల్ల అంకిరెడ్డి లక్ష్మీపూర్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు. నీరు అందించాలని. గతంలో పెద్ద లింగాపూర్ గ్రామంలో నెలరోజులు దీక్ష చేస్తే. స్థానిక ఎమ్మెల్యే మానకొండూర్ ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే మానకొండూరు. అతను మూడు కోట్ల రూపాయలు కాల్వకు విడుదల అయ్యాయని చెప్పి ఇప్పటివరకు పనులు పూర్తి చేయకపోవడం ఏమిటని. అప్పుడు ప్రకటించిన మూడు కోట్ల రూపాయలు ఎక్కడికి వెళ్లాయనిఅలాగే స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు. నియోజకవర్గ ప్రజలకు ఏది సమస్య వచ్చిన. పరిష్కరిస్తానని చెప్పి. వారంలో రెండు రోజులు ఇక్కడే ఉంటానని ప్రజలను మభ్యపెడుతున్నారని. మీ ప్రభుత్వం హయాంలో కాలువ నిర్మాణం పనులు ఎందుకు పూర్తి చేపట్ట.లేకపోయారని. కనీసం మీ. బి. ఆర్. ఎస్. పార్టీ .నాయకులు .రైతుల గురించి. పట్టిచ్చుక.పోగా వారికి మద్దతు.తెలుపుక.పోగా పట్టించుకునే పాపాన పోలేదని. ఇక్కడే తిరుగుతూ ఇక్కడే ఉంటూ. మీరు వచ్చినప్పుడల్లా చూస్తూ ఉన్నారు తప్ప ఏమి చేస్త. కనీసం రైతుల కష్టలు వివరించి వారికి సాగు మీరు అందడం లేదని కాల్వ ద్వారా ప్రజలకు సాగునీరు అందించే విధంగా పై అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి పనులు పూర్తి చేసే విధంగా. రైతులకు న్యాయం చేయాలని. దీక్ష చేస్తున్న రైతులకు మద్దతు తెలుపాలని. అలాగే అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ వచ్చి ఇన్ని రోజులైనా కనీసం రైతులను గురించి పట్టించుకున్న పాపాన పోలేదని. కాల్వ నిర్మాణ పనుల గురించి వచ్చిన ప్యాకేజీ డబ్బులు ఏమయ్యా అని. వెంటనే. కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందే విధంగా కృషి చేయాలని పై అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి రైతులు చేస్తున్న దీక్షను విరిమిశీపజేసి. నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ లేనియెడల. బిజెపి ఆధ్వర్యంలో, ఇట్టి నిరాహార దీక్ష రాస్తారోకో కార్యక్రమాన్ని ఉధృతంగా నిర్వహిస్తామని. రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ధర్నా చేస్తున్న బిజెపి నాయకులు కార్యకర్తలు ను. అరెస్టు చేసి స్టేషన్కు తరలించడం జరిగింది. ఇట్టి ధర్నాలో కార్యక్రమంలో. బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయినిగోపి. బీజేవైఎజిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి. తంగళ్ళపల్లి బిజెపి మండల అధ్యక్షులు వెన్నమనేనిశ్రీధర్ రావు. బిజెపి నాయకులు.కార్యకర్తలు. రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**నడికూడ,నేటిధాత్రి:** మండలంలోని ముస్త్యాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో చైల్డ్ సేఫ్టీ, యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్కోటిక్ డీఎస్పీ రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను,యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎక్కడైనా డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1908 హెల్ప్లైన్కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు క్రీడా సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. చిన్నారుల భద్రత,మంచి అలవాట్లు ఆరోగ్యకరమైన జీవన విధానం గురించి కూడా అవగాహన కల్పించారు. బైక్ నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడటం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ విద్యార్థులు డీఎస్పీ కి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్ గీసిన మొబైల్ మత్తు వీడండి అనే అవగాహన చిత్రం అక్కడికి వచ్చిన వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ బోట్ల శ్యామల, వార్డు సభ్యులు,స్థానిక ఎస్సై పవన్ కుమార్,పంచాయతీ కార్యదర్శి కరుణశ్రీ అంగన్వాడీ టీచర్,ఆశా వర్కర్స్,గ్రామ పంచాయతీ సిబ్బంది,మహిళా సంఘాల సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పావని, సత్యపాల్,గ్రామ యువత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గండిలచ్చపేట గ్రామంలో సావిత్రి బాయ్ పూలే వర్ధంతి...



**తంగళ్ళపల్లి,నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామంలో. సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణిఅని. తెలియజేస్తూ గండి లచ్చపేట గ్రామంలో. విద్యార్థుల ఆధ్వర్యంలో సావిత్రి పూలే బాయి. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు గ్రామ సర్పంచ్. జంగిటిఅంజయ్య. పాక్స్ డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్. ముదిరాజ్ సంఘ మండల అధ్యక్షుడు బొండాల శ్రీశైలం. జంగిటిఅనిల్. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కాలనీలో. రోడ్ల శుభ్రత....



**తంగళ్ళపల్లి,నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామపంచాయతీ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ గ్రామపంచాయతీలో గ్రామస్తులతో కలిసి రోడ్లు శుభ్రం చేయడం జరిగింది. ఇందులో గ్రామంలోని ప్రజలు. తమకు సంబంధించిన ఏమైనా అవసరాలు సమస్యలు ఉనచో గ్రామపంచాయతీ పాలకవర్గానికి గాని అధికారులకు గాని నేరుగా తెలియజేసి తమ సమస్యలు వరిష్కరించకోవలనిందిగా తెలియజేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా తమ సమస్యలు నెర.వేర్చుకోవాలని సందర్భంగా తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు .కొంపెల్లి శ్యామ్. కొక్కులవరలక్ష్మి. రుక్కుశీభాయ్. భారతవ్వ. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఇనుగుర్తిలో ఆకస్మికతనిఖీ విద్యుత్ శాఖ సి ఈ రాజు చౌహన్



**ఇనముద్రం,నేటిధాత్రి:** క్షేత్ర సందర్శనలో భాగంగా చీఫ్ ఇంజనీర్ రాజు చౌహన్ ఇనుగుర్తి సెక్షన్ ఆఫీస్ మరియు సబ్ స్టేషన్ లను పరిశీలించడం జరిగింది. పరిశీలనలో భాగంగా సమ్మర్ ఆక్షన్ ప్లాన్ లో ట్రాన్స్ఫార్మర్లు పెట్టాలని మరియు అవసరమైన దగ్గర మిడిల్ పోల్స్ వేయాలని సూచించడం జరిగింది. ప్రమాద భరితంగా ఉన్న ప్రదేశాలను త్వరితగతంగా సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆదేశించడం జరిగింది. విద్యుత్ వినియోగించు వారు పొదుపు గా వినియోగించు కోవాలని సూచనలు చేయడం జరిగింది వినియోగదారులు ఐ ఎస్ ఐ మార్క్ ఉన్న మోటార్స్ అలాగే వైర్స్ స్టాటర్స్ వాడటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్క వ్యవసాయ మోటార్స్ కి కేపాషిటర్స్ తప్పకుండ ఫిట్ చేసుకోవటం తప్పనిసరి అని, ఆటో స్టాటర్స్ వాడకూడదు అని సూచనలు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరు రైతులు స్వతాగా విద్యుత్ సరఫరాలో ఏవైనా లోపాలు ఉంటే సరి చేసుకోవడం లాంటి పనులు చేసుకోకుండా మా విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని సిబ్బంది వచ్చి సరి చేస్తారని వివరించారు. కావున తొందర పడి సొంతంగా విద్యుత్ పనులు చేయకండి విద్యుత్ ప్రమాద బారిన పడకండి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ డి ఈ రాములు , ఏ ఈ రాజు, కింద పైన ఎల్ ఐ బోద శ్రీను, ఎల్ ఎం యశ్వంత్, ఏ ఎల్ ఎం అంబేద్కర్, సహాయకులు రమేష్, యాకన్నా పాల్గొన్నారు

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**9 వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి, బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలి.**



**యాదగిరిగుట్ట,నేటిధాత్రి:** తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలమల్లు ఆదేశాల మేరకు. జిల్లా అధ్యక్షులు పల్లపు బాలయ్య ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి వచ్చే బడ్జెట్ అసెంబ్లీ సమావేశంలో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కుల అభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వడ్డెర కులాన్ని బీసీ జాబితాలో నుంచి ఎస్టీ జాబితాలో చేర్చాలని ఈరోజు వినతిపత్రం ఈయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సురేష్ జిల్లా యూత్ అధ్యక్షులు పల్లపు నాగేష్ ఆలేరు నియోజకవర్గం అధ్యక్షులు దండ్ల భానుచందర్ మండలాధ్యక్షులు ఆలకుంట్ల రాజు పట్టణ అధ్యక్షులు ఆలకుంట్ల శీను పట్టణ ఉపాధ్యక్షులు కొమరాజుల రాజు శివరాత్రి పోశయ్య దండ్ల బాల నరసింహ శివరాత్రి శేఖర్ మక్కాల దుర్గయ్య పాల్గొనడం జరిగింది

# అందరికీ ఆరోగ్య రక్ష, ఆరోగ్య తెలంగాణ 99 డేస్



**కేసముద్రం,నేటిధాత్రి:** ప్రజా పాలన ప్రగతి ప్రాణాలికలో భాగంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేసముద్రంలో, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ఆదేశానుసారం, మెటర్నరీ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, శిబిరం ప్రారంభిస్తూ, ఈ, స్పెషాలిటీ వైద్య శిబిరంలో, స్త్రీ వైద్య నిపుణులు, ఆర్తో, పీడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్, డెంటల్ డాక్టర్, ఆప్తమాలోజి, సంబంధించిన స్పెషాలిటీ డాక్టర్ పాల్గొని, సేవలందించడం అందించడం జరిగింది. ఇవి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్టు పేర్కొనడం జరిగింది. ఈ శిబిరంలో ప్రజలందరూ పాల్గొని, విజయవంతం చేయడం జరిగింది. ఈ శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్, నంబి కిషోర్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ ప్రణీత గైనకాలజిస్ట్, డాక్టర్ వైష్ణవి, పిల్లల వైద్య నిపుణురాలు, డాక్టర్ శ్రీవల్లి ఆప్తమాలోజి, డాక్టర్ కుంకుమేశ్వర్, ఆర్థోపెడిక్స్, డెంటిస్ట్ డాక్టర్ మిరాజ్, డాక్టర్ శ్రీరామ్ జనరల్ మెడిసిన్, కె.వి.రాజు, పురుషోత్తం, హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఇ వో లౌకియా, ల్యాబ్ టెక్నీషియన్స్ అక్బర్, లావణ్య, హెల్త్ సూపర్వైజర్స్, చారి, మాధవి, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రాయికల్ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

## చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**రాయికల్. మార్చి 10 నేటిధాత్రి:** మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి  ఇటీక్యాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి, పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మంగళవారం రాయికల్ మండల కేంద్రంలో పారిశుధ్య పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాలు మరియు ప్రజా ప్రదేశాల్లో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పట్టణ ప్రజలకు శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన



వాతావరణం కల్పించడం కోసం పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం మండలంలోని ఇటీక్యాల గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడి కేంద్రం మరియు జెడ్పిహెచ్ఎస్ పాఠశాల భవనాల పనులను పరిశీలించారు. చేపడుతున్న నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు త్వరితగతిన ఆరోగ్య, విద్యా సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యం, విద్య మరియు పోషకాహార సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సమయపాలనతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఐజూా కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ చైర్మన్, స్థానిక సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం.....

## డ్రగ్స్ బారి నుండి బావిభారత పౌరులను రక్షిద్దాం....
## ఈగల్ టీం డిఎస్పి ఉపేందర్....



**కమలాపూర్,నేటిధాత్రి:**(హనుమకొండ) బావి భారత పౌరుల జీవితాలను నాశనం చేస్తూ,సమాజానికి పెనుభూతంగా తయారైన డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలని ఈగల్ టీం డిఎస్పి ఉపేందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేరకు తెలంగాణ ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలోనీ కమ్యూనిటీ హాల్లో విద్యార్థులు,గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు,వైద్య సిబ్బంది,మండల అధికారులతో నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు డ్రగ్స్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు యువత డ్రగ్స్ బారినపడి తమ విలువైన జీవితాలను పాడు చేసుకుంటున్నారని,భవిష్యత్తును కోల్పోతున్నారని, దానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఆర్థికంగా,శారీరకంగా,మానసికంగా క్రుంగి పలువురు తమ జీవితాలన్ మధ్యలోనే బుగ్గి పాలు చేసుకుంటున్నారని,మరి కొందర్ ఆ మత్తులో నేరాలు,ఘోరాలు చేస్తూ సమాజానికి చీడ పురుగులుగా తయారై సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్త పరిచారు.డ్రగ్స్ వాడటం వల్ల కలిగే పలు అనర్థాలను వివరించారు.పిల్లలను డ్రగ్స్ కు దూరంగా ఉండేటట్లు వారిపై దృష్టి సారించాలని తల్లిదండ్రులను,పాఠశాల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం పాఠశాల విద్యార్థి విద్యార్థులచే డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మానవహారాన్ని ఏర్పాటు చేసి డ్రగ్ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.డ్రగ్ రహిత గ్రామంగా మార్చేందుకు అందరము కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్హెచ్ఓ నవీన్,కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ తో పాటు వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ వైద్యులు,సిబ్బంది, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మరియు వివిధ విభాగాల మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# రామాయంపేటలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి




**రామాయంపేట ,నేటిధాత్రి:** ఈ సందర్భంగా ఫౌండర్ అశ్విని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలు పెరగని పోరాటం చేసి మహిళా హక్కులను సాధించిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని అన్నారు.అలాగే ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి అని, సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి అనేక ప్రయత్నం చేసిన సామాజిక ఉద్యమకారిని సావిత్రిబాయి పూలే అని అన్నారు.అలాగే మహాత్ములు చూపిన బాటలో యువత నడుస్తూ చెడు మార్గాన్ని వదిలిపెట్టి సన్మార్గంలొ నడుస్తూ మంచి లక్షణాలను అలవాటు చేసుకొని మంచి యువకులుగా ఎదగాలని, సమాజానికి మన వంతుగా ఎంతో కొంత సహాయం చేయాలని, మహనీయుల ఆశయాలను పునికిబుచ్చుకొని మన చుట్టూ ఉన్న ప్రాంతమునకు, ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతూరి రాజు , కౌన్సిలర్ శంకర్ గౌడ్, అబ్రమైన గంగా రాములు , అల్లాడి వెంకట్, చిలుకా స్వామి, భూమా సిద్ధ రాములు , భూమా కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ఆధిపత్యం సాధించాలి



**నాగర్ కర్నూల్,నేటిదాత్రి:** జిల్లా నాగర్ కర్నూల్ మహిళా దినోత్సవం పునస్కరించుకొని మార్కెట్ శివాలయంలో మహిళలకు శాలువాలతో సనాతన ధర్మ పరిరక్షణ ఆనియన్స్ కమిటీ ప్రెసిడెంట్ బాదం నరేందర్ సన్మానించారు ఆయన మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న పరిమాణాలను అంచనా వేసుకుంటూ అన్ని రంగాల్లో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే మహిళ సాధికారత సాధ్యమవుతుందని అన్నారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని నిర్దేశించి పదో వార్డు మాజీ కౌన్సిలర్ బాదంసునీత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగములలో రాణించేందుకు కావలసిన నా వంతు సహాయకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జర్నల్ సెక్రెటరీ ప్రతాపచారి, ట్రెజరర్ వేదవతి, ఆర్గనైజర్ సెక్రెటరీ రాము, ప్రశాంత్ రెడ్డి, శోభ, శీను వైస్ ప్రెసిడెంట్ పద్మ, మహాలింగం, సరస్వతి, వెంకటేష్ అనురాధ జెయింట్ సెక్రెటరీ, నాగరాజ్ మురళీమోహన్ శ్రీను నందకిషోర్ పాల్గొన్నారు.

# వృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన కల్పించి న్యాయం చేస్తాము



**వనపర్తి,నేటిదాత్రి:** వృద్ధుల చట్టాలపై అవగాహన కల్పించి న్యాయం చేస్తామని అదనపు కలెక్టర్ కీమ్య నాయక్‌హౌతెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ ఛాంబ ర్ లో వృద్ధులు సీనియర్ సిటిజన్స్ జిల్లా కమిటీ సభ్యులహౌసమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ సీనియర్ సిటిజన్స్ సమస్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు. సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు సమాజంలో వృద్ధులు కుటుంబ పరంగా ఎదుర్కొంటున్న సమస్యలపైహౌహౌపలు కీలక సూచనలను చేశారు సమాజంలో వృద్ధులైన తల్లిదండ్రులను పిల్లలు పట్టించుకునే విధంగా సంరక్షించుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ సభ్యులు సూచించారుహౌఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉందన్నారు. జిల్లాలో వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. ప్రభుత్వం తరఫున అట్టి సంవత్సరం పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. వృద్ధుల సమస్యలపై ఇప్పటి వరకు 127 ఫిర్యాదులు వచ్చాయని 65 పరిష్కరించామన్నారు ఈ సమావేశంలో డి.ఎస్.పి బాలాజీ నాయక్, డిఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, డి డబ్ల్యు ఓ సుధారాణి, ఆర్డీఏ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్, సీనియర్ సిటిజన్స్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,నేటిధాత్రి:** ప్రజలతో మమేకమై 99 రోజుల ప్రత్యేక కార్యాచరణతో పారిశుధ్య మునిసిపల్ గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ జాము రవి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యచరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మూడు చింతలపల్లి పురపాలక సంఘంలోని 7వ వార్డు లింగాపూర్ తండా, నాగిశెట్టిపల్లి ప్రాంతాల్లో శ్రమదానం, రోడ్లను శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు నవీన్ నాయక్, నీరజ్ గౌడ్, చిన్నలచ్చా సరిత శ్రీనివాస్ గౌడ్, మేనేజర్ ఉషా, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గౌతమి, రాజేశ్వర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్, మాజీ సర్పంచ్ కృపాకర్ రెడ్డి, గ్రామస్తులు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నవతరాన్ని రక్షించు కుందాం

## డ్రగ్స్ నియంత్రణకు అడుగులు




**శాయంపేట,నేటిధాత్రి:** హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో కూడలి వద్ద నవ తరాన్ని రక్షించుకుందాం డ్రగ్స్ నిర్మూలనకై ఎస్సై ఆధ్వర్యం లో మహోత్తరమైన కార్య క్రమం చేపట్టారు. నేటి తరం యువతతో మత్తు పదార్థాల వినియోగం పెరుగుతుండ డంతో ఆందోళన చెందుతు న్నారు. దీన్ని అరికట్టడానికి డ్రగ్స్ నిరోధక చట్టాలను పదును తేల్చడం, శిక్షణ పెంపుతో పాటు పోలీస్ సిబ్బంది ప్రజలకు డ్రక్స్ వల్ల అనర్థాలు గురించి వివరంగా తెలపడం జరిగింది. డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది




**పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట.....** ప్రతి మనిషి నిజ జీవితంలో ఎన్నో సవాళ్లు ఒత్తిళ్లను ఎదుర్కొనాల్సి వస్తుంది వాటి నుండి తాత్కాలిక ఉపశమ నం పొందడానికి చాలామంది పిల్లలు డ్రగ్స్ ను ఆశ్రయిస్తు న్నారు. స్నేహితులు బలవం తం పెట్టడంతో డ్రగ్స్ కు అలవాటు పడడం దాని నుండి నిర్మూలన చేసే బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుంది. సినిమాలు, వెబ్ సిరీస్ లు, వినోద కార్యక్ర మాల్లో ధూమపానం మద్య పానం డ్రగ్స్ వినియోగాన్ని సాధారణ అంశంగా ఫ్యాషన్ గా చూపుతున్నారు. మానసిక ఆరోగ్యమే ముఖ్యంనేటి ఉరుకుల పరుగుల ప్రపంచంలో పిల్లలను వ్యసనాలకు దూరంగా ఉంచడానికి తల్లిదండ్రులు చాలా ఉపయోగపడతారు రోజు కనీసం 10 నిమిషాలైనా ధ్యానంలో నిశ్శబ్దంగా ఉంటూ తమ గురించి తాము తెలుసుకునేలా సెల్ఫ్ ఎవర్నెస్ ప్రోగ్రాం ను ప్రోత్సహించాలి. శారీరిక సమస్యల పరిష్కారానికి, అవగాహన భరోసా పిల్లల్లో కల్పించాలి. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనకై సమావేశాలు ఏర్పాటు చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకై విద్యార్థులతో ప్రతిజ్ఞలు చేస్తున్నారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది ప్రజలు యాక్ట్ ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతిప్రణాళిక పాట ఆవిష్కరించిన

## హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు.



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి గాయకులు టిపిసిసి సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తను రాసి పాడిన పాటను మంగళవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రణవ్ బాబు చేతులమీదుగా ఆవిష్కరణ చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ ...కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్న తీరుపై ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గోనెల సమ్మన్న ముదిరాజ్ చాలా అద్భుతంగా రాసి పాడారఈ సందర్భంగా వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి (సింగర్)తాటిపల్లి జంపన్న, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల ఎల్లారెడ్డి,మండల ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లేర్ల కిరణ్ గుప్తా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# గండిపేటలోని గోల్కొండ రిసార్ట్‌లో ప్రారంభమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్క్‌షాపు .



**జహీరాబాద్,నేటిధాత్రి:** పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ లీడర్స్ సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, అసెంబ్లీ విప్ వివేకానంద హాజరయ్యారు. హౌఅసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రజా ప్రతినిధులకు మార్గనిర్దేశం చేశారు.హౌసభలో లేవనెత్తాల్సిన ప్రజా సమస్యలు, నియమ నిబంధనలు (రూల్ బుక్), రాజ్యాంగ విషయాలపై అవగాహన సమావేశాలు జరిగాయి.హౌఈ సమావేశాలను మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, శాసనమండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మధుసూధనా చారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, పలువురు సీనియర్ నాయకులు నిర్వహించారు.గండిపేటలోని గోల్కొండ రిసార్ట్స్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు వర్క్‌షాప్ జరిగింది.హౌఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు పాల్గొన్నారు.హౌఅసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రదర్శించే పద్ధతి, ప్రభుత్వ విధానాలపై పార్టీ వైఖరిపై ఎమ్మెల్యేలకు మార్గనిర్దేశం చేశారు.

# వనపర్తి వర్తక సంఘం భవనాన్ని ఖాళీ చేయించాలి




**వనపర్తి,నేటిదాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రం కమాన్ చౌరస్తా దివంగత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య కుమారుడు భూపేష్ హాస్పిటల్ ఎదురుగా వర్తక సంఘం భవనాన్ని దాదాపు 10 సంవత్సరాల పాటు ఒకే వ్యక్తికి అప్ప జెప్పారని వ్యాపారులు తెలిపారు వ్యాపారస్తు డు లగిశెట్టి శేఖర్ మాట్లాడుతూ వనపర్తి వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు వర్తక సంఘం భవనంలో ఉన్న వ్యాపారికి వర్తక సంఘం అధ్యక్షులు పాలా ది సుమన్ అగ్రిమెంట్ ఎన్ని సంవత్సరాలు లీజుకు ఇచ్చినారు అన్ని వివరాలు వ్యాపారస్తులకు తెలిపాలని కోరారు వర్తక సంఘం భవన నిర్మాణానికి మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి అప్పటి తెలుగుదేశం ప్రభుత్వన్ని ఒప్పించి నిధులు భవన నిర్మాణానికి ఇప్పించారని తెలిపారు 10 సంవత్సరాల పాటు ఒకే వ్యక్తికి సంఘము షాపులు అద్దెకు ఇవ్వడం పై వనపర్తి లో వ్యాపారస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం వనపర్తి జిల్లా కేంద్రం విస్తరించి పోయిందని మార్కెట్లో లక్షలు వేళల్లో అద్దెలు ఉన్నాయని 150 మంది కిరాణం వ్యాపారస్తులకు తూర్పు ఫేసు లో ఉన్న షాపును రెండుగా విభజించి కాంప్లెక్స్ లో మూడు షాపులను విభజించి 150 మందికి ఓపెన్ టెండర్ పెట్టి వ్యాపారం నిర్వహించుకోవడానికి అవకాశం కల్పించాలని పాలాది సుమన్ ను సీనియర్ వర్తక సంఘము నేతలను శేఖర్ కోరారు

# ఇఫ్తార్ విందు: మత సామరస్యానికి ప్రతీకగా వేడుకలు...



**జహీరాబాద్,నేటిధాత్రి:**కోహీర్ పట్టణంలోని బీదర్ బేస్ ప్రధాన కూడలిలో ప్రముఖ వ్యాపారవేత్త ముక్క శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. విందు అనంతరం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇలాంటి కార్యక్రమాలు మత సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయని ముస్లిం మత పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాచూరి కనకరత్నం, రాచురి చంద్రశేఖర్, బడంపేట శ్రీనివాస్, రాజేశ్వర్, చాంద్ ఖురేషి, మునవర్ పటేల్, శన్ను, వెంకటేశం, రాధాకృష్ణ, అశోక్ తివారీ, సంగయ్య, వీరారెడ్డి, హాజి సేట్, సర్దార్ సెట్, ముక్రం, అజర్ సెట్, మాన్యయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గంలో జరిగింది.

# ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంది

**డీసీసీ అధ్యక్షుడు వజ్రష్ యాదవ్ బోడుప్పల్లో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ**




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి :** ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మల్కాజ్గిరి కార్పొరేషన్ ఉప్పల్ జోన్ బోడుప్పల్ సర్కిల్లో రంజాన్ పండగను పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఉన్న మజీద్ హీకుతాబ్ షాహీ అలంగిరి వద్ద, చెంగిచర్ల మజీద్ ఈ బిల్లాల్ లో రాష్ట్ర ప్రభుత్వం



తరఫున హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబుద్దీన్ తో కలసి ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పర్వదినం శాంతి, సోదరభావం, సేవాభావానికి ప్రతీకని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బిబ్లాక్ ప్రధాన కరదర్శి కొత్త కిషోర్ గౌడ్, అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ కంటం శిరీష కృష్ణారెడ్డి, కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వం గుప్త, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, బొమ్మకు కళ్యాణ్, సీసా వెంకటేష్ గౌడ్, సింగిరెడ్డి పద్మారెడ్డి, చీరాల నరసింహ, సుమన్ నాయక్, పుల్లకండ్ల జంగారెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్, రాపోలు ఉపేందర్, సింగిరెడ్డి రాజు రెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అశోక్ నగర్ వినాయక దేవాలయంలో భారీ చోరీ

**రూ.30 లక్షలకు పైగా విలువ చేసే బంగారు,వెండి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లిన దొంగలు**



**పఠాన్ చెరువు,నేటిధాత్రి** : రామచంద్ర పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అశోక్ నగర్ వినాయక దేవాలయంలో మంగళారం తెల్లవారు ఝామున భారీ చోరీ చోటు చేసుకుంది. దేవాలయం గ్రిల్ తాళం పగలగొట్టి లోపలికి చొరబడిన దొంగలు ఆలయంలోని బంగారు,వెండి ఆభరణాలతో పాటు నగదును ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. కాగా సమాచారం అందుకున్న ఆర్సీపురం పోలీసులు దేవాలయానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... 8 కిలోల వెండి, 6తులాల బంగారు ఆభరణాలతో పాటు లక్ష నగదు ఎత్తుకెళ్లినట్లు తెలుపుతున్నారు. కాగా మొత్తం విలువ సుమారు రూ.30 లక్షలకు పైగానే ఉ ంటుందని అంచనా వేస్తున్నారు. నిత్యం రాకపోకలు కొనసాగించే ప్రాంతంలోని అలాయన్నే టార్గెట్ చేశారంటే.. తెలిసిన వాళ్లే అయ్యుండాలి లేదా అంతరాష్ట్ర ముఠా పని అయి ఉండాలని అనుమానిస్తున్నారు. దేవాలయాల్లో వరుస చోరీలు జరుగుతున్న పోలీసులు సరైన రక్షణ చర్యలు పాటించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పూజారి సాంబయ్య గౌడ్ 71వ జయంతి

**రోగులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**




**పరకాల,నేటిధాత్రి:** పిఏసీఎస్ మాదారం సొసైటీ మాజీ ఛైర్మెన్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి సాంబయ్య గౌడ్ 71 వ జయంతి సందర్బంగా పరకాల పట్టణంలోని సివిల్ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొచ్చు భాస్కర్ ఆధ్వర్యంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్.మడికొండ శ్రీను,పరకాల మున్సిపల్ 13 వ వార్డు కౌన్సిలర్ బొచ్చు మాధవిలత జాన్సన్,ముఖ్య అతిధిగా హజరై రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సాంబాన్న తొలిదశ ఉద్యమ నాయకుడని ఎంతోమందిని రాజకీయ నాయకులు తీర్చిదిద్దిన మహానుభావుడని తన జీవిత కాలం అంతయును రాజకీయ రంగంలో అనేక మందికి సహాయ సహకారాలు అందించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ ఒంటెరు రామూర్తి,బొచ్చు భాస్కర్,బొచ్చు సారయ్య,. బొచ్చు మహేష్,తంగళ్లపల్లి చంద్రశేఖర్,గుర్రం యాకోబు, హాస్పిటల్ సూపరిండెంట్ సివిల్ సర్జన్ డాక్టర్.గౌతమ్,సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్.పోరండ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగూర్ల జన్మదిన వేడుకలు

**మనసున్న మహానాయకుడు నాగుర్ల .....ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ కుంకుమేశ్వర దేవస్థానం చైర్మన్ గందే వెంకటేశ్వర్లు**



**పరకాల,నేటిధాత్రి:** పరకాల మండల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఫర్టిలైజర్ ఫస్టిసైడ్స్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం కుంకుమేశ్వర స్వామి దేవస్థానము నందు ప్రత్యేక పూజ మరియు అర్చన కార్యక్రమాలను నిర్వహించారు.అనంతరం పరకాల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ రావు నవత బ్రదర్స్ షాప్ ఆవరణలో నాగూర్ల యువసేన మరియు ఆరే సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి బ్రెడ్డు,పండ్లు,జ్యూస్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ పరకాల ముద్దుబిడ్డ ప్రజా నాయకుడు రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అన్నా అంటే ఆపదలో ఉన్నవారికి అండగా ఉండే నాయకుడు మన నాగుర్ల అని అలాంటి మంచి మనసున్న మహారాజు ఆయురారోగ్యాలతో ఆ దేవుని ఆశీస్సులతో మరెన్నో ఉన్నత స్థాయి పదవులను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఫర్టిలైజర్ యజమానులు వ్యాపారులు నాగూర్ల అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# ఝరాసంగం గ్రామంలో 8వ దశ ఎఫ్ఎమ్డి టీకా కార్యక్రమం



**జహీరాబాద్,నేటిధాత్రి:**ఝరాసంగం గ్రామంలో 8వ దశ "ఎఫ్ఎండి" (పాదం మరియు నోటి వ్యాధి) టీకా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో గ్రామ నూతన సర్పంచ్ వినోద బాలరాజ్, మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, గ్రామ నాయకులు రాజేందర్ సింగ్, జగదీష్ పటేల్ పాల్గొని ప్రోత్సహించారు.వారి సమక్షంలో, గ్రామంలోని పశువులకు టీకాలు వేయించారు మరియు పశువుల యజమానులకు ఎఫ్ఎమ్డి వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి వాస్. శివ కుమార్. కృష్ణుడు. రాములు. సులోచనా రాణి. సిబ్బంది. పాల్గొని విజయవంతంగా అమలు చేశారు.

# పెన్షన్ పెంపు కోసం మార్చి 13 న నిరాహార దీక్షలు

**ఛలో హైదరాబాద్కు వికలాంగులంతా తరలిరావాలిలి...ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములులి**

**జహీరాబాద్,నేటిధాత్రి:**వికలాంగుల పెన్షన్తో పాటు చేయూత పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 13 న హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద వికలాంగుల సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొనింటి నర్సిములు తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతున్న పెన్షన్స్ పెంచడం లేదు. 2023 డిసెంబర్ నుండే పెన్షన్ పెంచుతామని చెప్పి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హామీని అమలు చేయకుండా వికలాంగులను మోసం చేశారు.బడ్జెట్లో నిధులు కేటాయించకుండా ప్రభుత్వం వికలాంగుల పట్ల చిన్న చూపు చూస్తుంది. కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 26 నెలల నుండి చేయూత లబ్ధిదారులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ పెంచుతు ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్, బడ్జెట్ పెంపు కోసం మార్చి 13 న ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షలో జిల్లాలోని వికలాంగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.




# న్యాల్కల్ మండలం రుకుమాపూర్ లోని పురాతన ముస్లిం శ్మశానవాటికను ఆక్రమించే ప్రయత్నం...

**స్థానిక ముస్లింలలో ఆందోళన, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలనే బలమైన డిమాండ్**



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని రుకుమాపూర్ గ్రామంలో ఉన్న పురాతన ముస్లిం శ్మశానవాటికను కొంతమంది భూ కబ్జా మాఫియా కూల్చివేసినట్లు సంచలనాత్మక సంఘటన జరిగింది, దీని తర్వాత స్థానిక ముస్లింలలో తీవ్ర ఆందోళన కోపం ఉంది. మూలాల ప్రకారం, ఈ శ్మశానవాటిక పురాతన కాలం నుండి అక్కడ ఉంది దాని ప్రవేశ ద్వారం ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు గెజిట్లో కూడా ప్రస్తావించబడింది. ఈ శ్మశానవాటిక న్యాల్కల్ మండలానికి వెళ్లే ప్రధాన రహదారికి ఎదురుగా ఉంది, ఇక్కడ స్థానిక ముస్లింలు చాలా కాలంగా తమ మృతులను ఖననం చేస్తున్నారు. కొంతమంది భూ వ్యాపారులు తమ భూమికి మార్గం సుగమం చేయడానికి భూమిని కూల్చివేసి స్మశానవాటికను ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో, న్యాల్కల్ మండల తహసీల్దార్ హద్నూర్ పోలీస్ సబ్-ఇన్స్పెక్టర్కు ఇప్పటికే సమాచారం అందించినప్పటికీ, స్థానికుల ప్రకారం, సకాలంలో ఎటువంటి ప్రభావవంతమైన చర్య తీసుకోలేదు. తరువాత, భూ కబ్జాదారులు స్మశానవాటికలో కొంత భాగాన్ని కూల్చివేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే స్థానిక ముస్లింలు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వెంటనే న్యాల్కల్ తహసీల్దార్ హద్నూర్ పోలీసులకు మళ్ళీ సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ప్రభుత్వ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన న్యాల్కల్ మండల తహసీల్దార్ ప్రభు, భూ కబ్జాదారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఈ విషయంలో కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్య సందర్భంగా ఒక ట్రాక్టర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా నిరోధించడానికి శ్మశాన వాటిక భూమిని రక్షించాలని ఈ సంఘటనలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ముస్లిం ప్రతినిధులు డిమాండ్ చేశారు.




# సమ్మె జీతాలు, పేస్కేల్ అమలు చేయాలి




**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా న్యాల్కల్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు తమ సమ్మె కాలపు జీతాలు చెల్లించాలని, పేస్కేల్ అమలు చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. తెలంగాణ ఉపాధ్యాయ సంఘం (టీఎస్ యూటీఎఫ్) పిలుపు మేరకు మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఎదుట జరిగిన ఈ నిరసనలో ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పరిష్కారం లభించకపోతే దశలవారీగా ఆందోళనలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవి, మోహన్, రాజు, గోపాల్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పోతుగల్లు శివార్లో ఇష్టారాజంగా ఇసుక దందా... పర్మిషన్ లేని ఇసుక క్వారీ....

**అడుగంటిపోయిన భూగర్భ జలాలు....సిపిఐ ఎంఎల్ లిబరేషన్ భూపాలపల్లి జయశంకర్ జిల్లా కార్యదర్శి.... మారపల్లి మల్లేష్**



**మొగులపల్లి,నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండలం లోని పోతుగల్ గ్రామ శివారులో చలివాగులో ఎలాంటి ఇసుక క్వారీ పర్మిషన్ లేకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు చలివాగులో సుక్క నీరు లేకుండా ఎండిపోయినది చలివాగు ప్రవహిక ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతుల పొలాల్లో నీరు అందక ఉన్న బోర్లు ఎత్తిపోయే ప్రమాదం ఉన్నది పొలాలు ఇప్పటికే కొన్ని ఎండి పోతా ఉన్నాయి పొట్టకచ్చిన పొలాలకు ఈ సమయంలో నిరంతకపోతే రైతులు ఆరుకాలం పెట్టినటువంటి పెట్టుబడి రాక చేతికి వచ్చిన పొలం ఎండి పోతుంటే రైతులు లబోదిబో అనే పరిస్థితి దాపురించింది కానీ ఇసుక మాత్రం ఇష్టానుసారంగా తరలించడం వల్లనే భూగర్భ జలాలు అడగండి పోయి ఉన్న బోర్లు ఎత్తిపోతవున్నాయి తక్షణమే జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఇసుక దందాను అరికట్టాలని డిమాండ్ చేస్తా ఉన్నాం . ఎండిపోతున్న పొలాలకు నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులను ఆదుకోవాలని అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక బకాసురుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు... ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ అజయ్ పాల్గొన్నారు



## పాఠశాల పరిశుభ్రత కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా చీపురు పట్టి శుభ్రత పనుల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్




**నాగర్‌కర్నూల్, నేటిదాాత్రి:** ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పరిశుభ్రత పారిశుద్ధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సురేంద్ర వైస్ చైర్మన్ బాదం రమేష్ లతో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాధావ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరై పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ స్వయంగా చీపురు పట్టి పాఠశాల ఆవరణంలో చెత్తను తొలగిస్తూ శుభ్రత పనులు చేశారు ప్రతి ఒకరి బాధ్యతని కలెక్టర్ పేర్కొన్నారు పాఠశాలలు పరిశుభ్రంగా ఉంటే విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాటు పెంపొందుతాయని అన్నారు పాఠశాల ఆవరణాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు విద్యార్థుల్లో కూడా పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ పర్యావరణ పరిరక్షణపై చైతన్యం తీసుకురావాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు




**నడికూడ, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచనకమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్,పెస్టిసైడ్స్,సీడ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన సందర్భంగా నడికూడ మండల మణికంఠ ఫర్టిలైజర్ షాప్ వద్ద నడికూడ మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు పోశాల అశోక్ గౌడ్ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పిల్లల తిరుపతి గౌడ్,ప్రభాకర్ రావు, రవీందర్ రావు,రవీందర్,రాజు,దురిశెట్టి రేవంత్,రాజేష్,మోహన్ రావు,ప్రియరంజన్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతురాలికి నివాళులర్పించిన బీజేపీ డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి




**గణపురం, నేటిధాత్రి:** మండలం భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు సోమ దామోదర్ భార్య సోమ లక్ష్మి మరణించిన విషయం తెలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి వారి నివాసానికి చేరుకొని మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వెంట మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు జిల్లా నాయకులు దుగ్గి శెట్టి పున్నం చందర్ వడ్డెం రాజశేఖర్ డాకూరి కృష్ణ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు

## కోటి గోటి తలంబ్రాల శోభయాత్రకు అధికారుల కు ఆహ్వానం

▶▶ శ్రీ రామదాసు సేవ సమితి మరియు శ్రీ రామదాసు భజన మండలి ఆధ్వర్యంలో కోటి గోటి తలంబ్రాల శోభయాత్ర




**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో శ్రీ భద్రాచల సీతారాములా కల్యాణ కోటిగోటి తలంబ్రాల కార్యక్రమం ప్రతి సంవత్సరం సామూహికంగా చేయడం అనవయితీగా వస్తుంది. ఈ సంవత్సరం మార్చి12--2026గురువారం రోజునా కోటి గోటి తలంబ్రాల శోభయాత్ర నిర్వహణకు మండల తహసీల్దార్ సత్యనారాయణ స్వామి ఎంపీడీఓ ఎల్ భాస్కర్ ని సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు సబ్ ఇన్స్పెక్టర్ రేఖ అశోక్ ని మర్యాద పూర్వకముగా ఆహ్వానించడం జరిగిందని శ్రీ రామదాసు సేవ సమితి ఉమ్మడి జిల్లా బాధ్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారావుపేట సేవ సమితి అధ్యక్షులు బెనికి రాజేందర్ భజన మండలి అధ్యక్షులు ఆకుల దామోదర్ ఉపాధ్యక్షులు దూలం శంకర్ పనికేలా శివకృష్ణ సమితి సభ్యులు కురిమిళ్ల తిరుపతి గందే ప్రకాష్ పాల్గొన్నారు..

## మరణించిన కుటుంబానికి కోటిరుపాయల భీమా చెక్కు అందజేత




**పరకాల, నేటిధాత్రి:** పరకాల డిపోకు చెందిన కోచ్ బిల్డర్ దివంగత పి.రవి ఈనెల 1న జరిగిన ప్రమాదంలో మరణించగా ప్రమాద మరణ బీమా క్లెయిమ్ కింద కోటి రూపాయల విలువైన చెక్కును వరంగల్ రీజనల్ మేనేజర్ దర్శనం విజయ భాను సమక్షంలో యూనియన్ బ్యాంక్ హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ టి.కామేశ్వర్ రావు మరియు యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.కమలాకర్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ దర్శనం విజయ భాను మాట్లాడుతూ ఉద్యోగులు ప్రమాదం జరగకుండా జాగ్రత్తగా ఉండాలని తమ కుటుంబ భద్రత దృష్ట్యా బీమా పథకాలను వినియోగించుకోవడం చాలా అవసరమని తెలిపారు. అలాగే యూనియన్ బ్యాంక్ ద్వారా తక్కువ వడ్డీ రేట్లతో అందిస్తున్న గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు,విద్యా రుణాలను ఉద్యోగులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్)భాను కిరణ్, పరకాల డిపో మేనేజర్ రామ్ ప్రసాద్,వరంగల్1డిపో మేనేజర్ అర్పిత,పర్సనల్ ఆఫీసర్ సైదులు,అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, పుల్ల మల్లయ్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చిట్యాల ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 9సం. రాల వయసులో మహాత్మ జ్యోతిరావు పూలే తో వివాహం జరిగిందని, అనంతరం ఆయన ద్వారా చదువు నేర్చుకుని బాలికలకు శూద్రులకు మహిళలకు ప్రజలందరికీ విద్యను పునాదివేసి సమాజంలో సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. వారి హక్కుల కొరకు పోరాడిందనీ తెలిపారు. ఆమె 1831 జనవరి 3 న జన్మించి , 1897 మార్చి 10న ప్లేగు వ్యాధితో మరణించిందనిలి తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు పూలె తో కలిసి లి1848లో పూణేలో తొలి పాఠశాలను ప్రారంభించారని అన్నారు. సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పర్చడానికి 1852లో లిమహిళ సేవ మండల్‌లిఅనే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేశారని, 1853లో వితంతు మహిళ అనాధ శిశుల కోసం సేవా సదానంలిను ప్రారంభించారన్నారు. .. సమాజంలోని అంటరానితనం మూఢనమ్మకాలు కులాంతర వివాహాలు కరువు కాట కాలనుంచి ప్లేగు వ్యాధి నుండి అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త రచయిత్రి కవి సావిత్రిబాయి పూలే అని ఆమె చేసిన సేవలు మరువలేనివనీ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతల రమేష్ నాల్గవ వార్డు వార్డు సభ్యులు తౌటం నవీన్ ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు గురుకుంట్ల కిరణ్ గుర్రపు తిరుపతి రాజమౌళి పాముకుంట్ల చందర్ సినీ గేయ రచయిత మ్యాదరి సునీల్ జానపద గేయ రచయిత దాసరపు నరేష్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దూడపాక సాంబయ్య నాయకులు ఉయ్యాల రమేష్ రాయిని శ్రీనివాస్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పక్కగా భూ హక్కులకోసం రీసర్వే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్..

**పక్కగా భూ హక్కుల కోసం రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ వివరించారు..**





**రామాయంపేట, నేటిధాత్రి:** మంగళవారం రామాయంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో నిర్వహించిన భూభారతి రీ సర్వే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. 100 సంవత్సరాల పూర్వం నిజాం ప్రభుత్వం 35 నుంచి 40 సంవత్సరాల మధ్య కష్టపడి పనిచేసి భూమి నక్ష ను రూపొందించడం జరిగిందన్నారు. అప్పటినుంచి కొన్ని గ్రామాల్లో భూనక్షల్లో సమస్యల తలెత్తయన్నారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకే భూ రీ సర్వే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసి ప్రతి భూ కమతానికి ఆన్లైన్ డిజిటలైజేషన్లో పొంద పరుస్తామన్నారు. ఏలాంటి భూ వివాదాలు లేకుండా చేసి,భూమికి భూధార్ ను అందించడం జరుగుతుందన్నారు. భూమి ప్రతి రైతుకు ఒక సెంటిమెంట్ అని ,భూమికోసం రైతులు పరితపిస్తూఉంటారన్నారు. భూ సమస్యలు లేకుండా చేయడమే దీని ఉద్దేశం అన్నారు. జిల్లాలో 24 గ్రామాల్లో భూ రిసర్వే ను శాస్త్రీయంగా నిర్వహించి రైతుల భూ హక్కులను పరిరక్షిస్తామన్నారు. భూ రిసర్వే అనంతరం విదేశాల్లో ఉన్న వాళ్ళు సైతం పక్కగా వారి భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి,ఎ .డి ల్యాండ్ సర్వే కిషన్, డి.పి ఆర్ ఓ రామచంద్ర రాజు,తహసిల్దార్ రజనీ,ఎంపీడీవో గ్రామ సర్పంచ్ అనిల్, ఉప సర్పంచ్ ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకం ఎమ్మెల్యే జీఎస్సార్




**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలంలోని బుద్ధారం గ్రామంలో పశువుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టారు. గణపురం మండలంలోని బుద్ధారం గ్రామంలో పశువులకు సోకే గాలికుంట వ్యాధి నివారణకు టీకా కార్యక్రమాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి పశువులకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థికాభివృద్ధికి ఎంతో కీలకమని తెలిపారు. గాలికుంట వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగా టీకాలు వేయించడం అవసరమని సూచించారు. ప్రభుత్వం రైతుల పశుసంపదను కాపాడేందుకు పలు చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, ఉపసర్పంచ్ మారబోయిన ఐలయ్య,ప్రజాప్రతినిధులు, పశుసంవర్ధక శాఖ అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోడపత్రికలను ఆవిష్కరించిన సర్పంచ్.



**చిట్యాల, నేటిధాత్రి:** అడ్మిషన్ క్యాంపెనియన్లో భాగంగా మంగళవారం రోజున చిట్యాల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి తౌటం లక్ష్మీ గారిని కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరకాల లో గల వసతులు, కోర్సులు, మరియు ఇతర సౌకర్యాల గురించి వివరించడం జరిగింది, నూతన భవన ప్రారంభోత్సవం కూడా త్వరలోనే జరుగుతుందని తెలియజేయడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి అడ్మిషన్స్ కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు త్వరలో ఒక అవగాహన సమావేశం కూడా నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగా కళాశాలకు చెందిన వాల్ పోస్టర్స్ కూడా సర్పంచ్ చేతుల మీదుగా ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో తౌటం నవీన్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఏ శ్రీనివాసరెడ్డి, ఆర్ ఈశ్వరయ్య, డాక్టర్ జి రాజేశ్వర్ కుమార్, డాక్టర్ డి సంజయ్ కుమార్, మహేందర్ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ మారేపల్లి కొమురయ్య అధ్యక్షతన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డీలర్ స్వరూప విచ్చేసి ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లయ్య సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను మూఢనమ్మకాలను రూపుమాపుతూ అందరికీ విద్యను అందిస్తూ వారి హక్కుల కొరకు పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె మహారాష్ట్రలోని సతార జిల్లాలో 1831 జనవరి 3న జన్మించి 18 97 మార్చి 10 ప్లేగు వ్యాధితో మరణించిందని తెలిపారు. ఆమె బాలికలకు మహిళలకు అందరికీ సమానంగా విద్యను అందించి వారి హక్కులు మూఢనమ్మకాలు కుల నిర్మూలన కొరకు పోరాడిన మహనీయులన్నారు. సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ద్వారా చదువు నేర్చుకుని 1848లో మొదటి పాఠశాలను ఏర్పాటు చేసిందనీ తెలిపారు. 1852లో మహిళ సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు అలాగే 1853లో వితంతు మహిళ అనాధ శిశువుల కోసం సేవాసదానం ప్రారంభించింది అన్నారు 1872లో బ్రాహ్మణ వితంతు కుమారుడి యశ్వంత్ ని పిల్లలు లేనందున దత్తత తీసుకున్నారని చెప్పారు. కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ తన కుమారుడికి కులాంతర వివాహం జరిపిందన్నారు. 1896లో కరువు వచ్చి అల్లాడిపోతున్న ప్రజలను రక్షిస్తూ మరో పక్క ప్లేగు వ్యాధిత బాధపడుతున్న ప్రజలకు అన్ని విధాల ప్లేగు వ్యాధి నుంచి కాపాడిందని తెలిపారు. చివరకు సావిత్రిబాయి పూలే కు ప్లేగు వ్యాధి సోకి 1897 మార్చి 10న మరణించిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్ బూర్ణపెల్లి సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ సర్పంచ్ తోట సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ అంబేద్కర్ యువజన సంఘం టౌన్ మాజీ అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి మాజీ ఉప సర్పంచ్ మచ్చ రాజయ్య తదితరులు పాల్గొన్నారు

## నరేందర్ రెడ్డి కీ శుభాకాంక్షల వెల్లువ




**నెక్కొండ, నేటిధాత్రి:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా వేం నరేందర్ రెడ్డి ఎంపిక కావడం పట్ల నర్సంపేట ప్రాంతంలో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో అసెంబ్లీ డిలిమిటేషన్‌కు ముందు మానుకోట నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ తరఫున శాసనసభ్యుడిగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి, నెక్కొండ మండల ప్రజలకు మరియు స్థానిక నాయకులకు సుపరిచితుడు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో భూంపల్లి దేవేందర్ రావు, చల్ల శ్రీపాల్ రెడ్డి కలిసి వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రాజ్యసభలో తెలంగాణ సమస్యలను బలంగా ప్రస్తావిస్తూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలందించాలని ఆకాంక్షించారు. వేం నరేందర్ రెడ్డి రాజకీయ అనుభవం, ప్రజలతో ఉన్న అనుబంధం రాజ్యసభలో రాష్ట్రానికి మరింత ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## నీటిపారుదల అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న రైతులు



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక గ్రామ శివారులోని వీణవంక చెరువు వెనుక రైతులు పంట పొలాలకు చెరువులో సరిపడ నీరు లేక మంగళవారం హుజురాబాద్ డివిజన్ నీటిపారుదల శాఖ అధికారులకు సాగునీరు కావాలని , పంట పొలాలను రక్షించాలని కోరుతూ,60 మంది రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ.. పొట్టకు వచ్చిన వరి పొలాలను సాగునీరు సకాలంలో అందించి, రైతులను కాపాడాలని, 200 ఎకరాల వరి పొలాలపై వెయ్యి మంది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని,జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి, సకాలంలో సాగునీరు అందించాలని, రైతులను కాపాడాలని, వీణవంక రైతులు ప్రాధేయ పడుతున్నమన్నారు. రైతుల సమస్యపై నీటిపారుదల అధికారులు డి ఈ ఈ మమత, ఏ ఈ ప్రత్యూష లు స్పందిస్తూ, పై అధికారులకు విషయం తెలియపరచి, సాగునీటిని పంట పొలాలకు అందించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. వేసవిలో రెండు తూములు రిపేర్ చేసి, చెరువులో సాగునీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో నీల మొండయ్య, ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ రాంపల్లి రాములు, వేణు రవి, వేణు సంపత్, తాటికొండ సదానందం, గెల్లు కొమురయ్య , ముద్దెర శ్రీనివాస్,ముష్క శ్రీనివాస్, ముష్క రంజిత్, దాసరపు పోచయ్య, మిడిదొడ్డి సమ్మయ్య,రెడ్డి రాజుల చెంద్ర మొగిలి, నీల శ్రీనివాస్,నీల జంపయ్య, తొట్ల మల్లయ్య, దాద రవీందర్, ఆశీర్వాదం, రాములు,వేణు కిషన్ తదితరులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండంపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**మల్లాపూర్, నేటిదాత్రి:** గుండంపల్లి గ్రామంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం, మురుగునీటి కాలువల పూడికతీత మురుగునీటి కాలువల వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి తండా జగదీష్ పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని మహిళా సంఘం భవనం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య పంచాయతీ కార్యదర్శి నారాయణ రెడ్డి ఏఎంసీ చైర్మన్ అంతడ్పుల పుష్పలత నర్సయ్య ఉపసర్పంచ్ జగ్గుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను పేరుతో దౌర్జన్యం గ్యాస్ సిలిండర్ పట్టుకెళ్లిన మున్సిపల్ సిబ్బంది

## లక్షల బకాయిదారులు కంటికి కనిపించరా..? పేదలపై మాత్రమే మున్సిపాలిటీ దౌర్జన్యం హా!

**వరంగల్, నేటిధాత్రి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్ను వసూళ్ల పేరుతో మున్సిపల్ సిబ్బంది దౌర్జన్యానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. కేవలం రూ. 6,000 ఇంటి పన్ను బకాయి ఉందని చెప్పి, ఇంట్లో వంట చేసుకునే గ్యాస్ సిలిండర్‌ను బలవంతంగా తీసుకెళ్లినట్లు బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటి పన్ను వసూళ్ల పేరుతో జరుగుతున్న చర్యలు ఇప్పుడు విమర్శలకు దారితీస్తున్నాయి. లక్షల రూపాయలు బకాయి ఉన్న పెద్ద మనుషులపై ఎలాంటి చర్యలు తీసుకోని అధికారులు, కేవలం రూ. 6 వేల ఇంటి పన్ను బకాయి ఉందని పేద కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు











వినిపిస్తున్నాయి. ఇంటి పన్ను చెల్లించాలంటూ వెళ్లిన మున్సిపల్ సిబ్బంది, ఆర్ఐ సోహైల్ ఆధ్వర్యంలో ఇంట్లో వంట చేసుకునే గ్యాస్ సిలిండర్‌ను బలవంతంగా తీసుకెళ్లినట్టు ఆరోపణలు ఉన్నాయి. పన్ను బకాయి గురించి మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. ఇదే విషయంలో సదరు ఆర్ ఐ కి ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకోగా 6వేల రూపాయలు బాకీ ఉన్నట్లు తెలిపారు. సిలిండర్ తీసుకుని బయట పెట్టగానే డబ్బులు కట్టినారు. వాళ్ల గ్యాస్ సిలిండర్ వాళ్ళకు ఇచ్చినట్లు తెలిపారు. అయితే లక్షల రూపాయలు బకాయి ఉన్న ప్రభావశీలులపై మాత్రం చర్యలు తీసుకోకుండా, పేదలపై మాత్రమే కఠినంగా వ్యవహరించడం ద్వంద్వ వైఖరి కాదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పన్ను వసూళ్ల పేరుతో పేద ప్రజలను పీడించడం మానుకోవాలని, ఈ ఘటనపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఇంటర్" పరీక్షా కేంద్రాల వద్ద డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రచారం



**మెట్పల్లి, నేటిధాత్రి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, అరోరా జూనియర్ కళాశాల, నరేంద్ర జూనియర్ కళాశాలలతో పాటు ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండల కేంద్రాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలలో మంగళవారం రోజున మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది సమక్షంలో అడ్మిషన్ల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన కరపత్రాలను ఆ యా కళాశాల పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఈ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ టీ. దేవన్న మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు అందరూ విధిగా అడ్మిషన్లు తీసుకోవాలని సూచించారు. మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, దాంట్లో భాగంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాస్టల్ సదుపాయం, స్కాలర్షిప్ సదుపాయం, పోటీ పరీక్షలకు సిద్ధం చేయటానికి" శిక్షణ" వంటి అన్ని అంశాలలో తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని, ఈ సౌకర్యాలను ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ దేవన్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆ యా పరీక్షా కేంద్రాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కళాశాల సిబ్బంది బిల్ల రాజేందర్, ఏ. మనోజ్ కుమార్, అంజయ్య, శ్రీకాంత్, సత్యశోధన్ , దశరధంలతో పాటు బోధనేతర సిబ్బంది లక్ష్మి నారాయణ, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి మహిళా భాగస్వామ్యం ముఖ్యం..

- ఈ - సైకిళ్ళు మరియు బ్యాంకు లింకేజీ రుణాల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి..
- ఇంటికో మహిళా పారిశ్రామిక వేత్తను చేయాలన్నదే నేడు బాబు లక్ష్యం..
- మహిళలు సామాజిక, ఆర్థిక, విద్య అన్ని రంగాల్లో రాణించాలి..



**పలమనేరు, నేటిధాత్రి:** ఆర్థికంగా సామాజికంగా పురుషులతో సమానంగా మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తేనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఎలక్ట్రానిక్ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూమహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. దాంతోపాటు ప్రతి మహిళ ఓ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే నేడు చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకొని విరివిగా రుణాలు సైతం అందిస్తున్నామన్నారు. కాబట్టి మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు విద్యా రంగాలలో పురుషులకు ధీటుగా రాణించాలని ఆయన సూచించారు. మహిళలు పురుషులతో సమానంగా ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అదేవిధంగారాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా సుస్థిరంగా ఉన్నపుడే అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఎ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.





రాబోయే ఎన్నికల్లో సైతం కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలబడి అభివృద్ధి, సంక్షేమానికి అనంతరం మున్సిపల్ పరిధిలోని 508 స్వయం సహాయక సంఘ గ్రూపులకు రూ. 69. 10 కోట్ల బ్యాంక్ లింకేజి, సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ ప్రోగ్రామ్ ద్వారా 75 మందికి రూ. 1. 65 కోట్లు, ఇద్దరు లబ్ధిదారులకు ఉచితంగా ఎగ్ కార్ట్స్ ను ఆయన పంపిణి చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీకి చెందిన 258 మంది లబ్ధిదారులకు ఈ- సైకిళ్లను ఆయన అందజేశారు.

**ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కేక్ కటింగ్..** ఇలా ఉండగా అసెంబ్లీ సమావేశాల కారణంగా ఈ నెల 8న మహిళా దినోత్సవం రోజున ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆ వేడుకను ఈ సందర్భంగా జరుపుకున్నారు. దీంతో ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మరియు డిఆర్డిఏ పీడి శ్రీదేవిల ఆధ్వర్యంలో గ్రూప్ మహిళలు కేక్ ను కట్ చేసి వేడుక జరుపుకున్నారు. స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్న ఆర్పీలు, మున్సిపల్ సిబ్బందిని ఈ సందర్భంగా వారు సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, నాయకులు గిరి, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, కిరణ్, బిఆర్సి కుమార్, క్రిష్ణ మూర్తి, మదన్, శ్రీధర్, భాస్కర్, సుధాకర్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పంట ఉత్పాదకత, రైతు సంక్షేమంపై వివరాలు కోరిన

## తిరుపతి ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, నేటిధాత్రి:** వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో పంటల ఉత్పాదకత పెంపు అంశంపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. వరి వంటి ప్రధాన పంటల దిగుబడులు జాతీయ సగటుతో పోలిస్తే తక్కువగా ఉన్న నేపథ్యంలో రాష్ట్రానికి ప్రత్యేక పంట ఉత్పాదకత వ్యూహం రూపొందించిందా అని కేంద్రాన్ని అడిగారు. అలాగే జిల్లాల వారీగా దిగుబడి లోటుపాట్లపై అంచనాలు చేసి వాటిని రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకున్నారా, సూక్ష్మ సాగు విధానాలు, మెరుగైన విత్తనాల వినియోగం, వ్యవసాయ సలహా సేవలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల అనుసంధానం వంటి చర్యలు తీసుకుంటున్నారా అని వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరి సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ మిషన్ ద్వారా వరి, గోధుమలు, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, నూనె గింజలు వంటి పంటల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ప్రతి సీజన్‌కు ముందు విత్తన అవసరాలు అంచనా వేస్తూ కొత్త అధిక దిగుబడి రకాలను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి పథకం ద్వారా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ఉపయోగించేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 2015,16 నుండి 2026 ఫిబ్రవరి వరకు ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 11.49 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అమలు చేసినట్లు వెల్లడించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను బలోపేతం చేయడానికి రాష్ట్రంలో 716 ఎఫ్‌పీవోలు నమోదు కాగా, 318 ఎఫ్‌పీవోలకు సుమారు రూ. 20. 84 కోట్ల ఈక్విటీ గ్రాంట్ విడుదల చేసినట్లు కేంద్రం తెలిపింది. రైతులు అధిక విలువ కలిగిన పంటల వైపు మళ్లేందుకు ఉద్యాన పంటల అభివృద్ధి, పంట వైవిధ్యీకరణ, వాల్యూ చైన్ అభివృద్ధి వంటి కార్యక్రమాలు కూడా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పప్పుధాన్యాల ఉత్పత్తి పెంపు కోసం మిషన్ ఆత్మనిర్భర్ ఇన్ పల్సెస్, నూనె గింజల ఉత్పత్తి పెంపు కోసం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ వంటి పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు.

# నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు రాష్ట్ర, జిల్లా సంఘ నాయకులకు ఘన సన్మానం



**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ ఎరుకల రాష్ట్ర సంఘం ఆదేశాల అనుసారం సంగారెడ్డి జిల్లా ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన ఎరుకల కౌన్సిలర్లకు, సర్పంచులకు, వార్డ్ మెంబర్లకు సంగారెడ్డి జిల్లా బైపాస్ లో ఉన్న ఆయోగ భవనంలో జిల్లా సమావేశం ఏర్పాటు చేసి, ఎరుకల ప్రజా ప్రతినిధులైన కౌన్సిలర్ కిషన్ అన్నారం, కౌన్సిలర్ నర్సింలు సదాశివపేట్, కౌన్సిలర్ శ్రీకాంత్ కోహీర్ ,మరియు సర్పంచ్ , వార్డ్ మెంబర్లకు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుతాడి రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండ్లాపురం గోపాల్, రాష్ట్ర సలహాదారులు కెంపుల రాజు ఆధ్వర్యంలో నిమ్మల కిష్టయ్య గారిని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మరియు జిల్లా ఇన్చార్జిగా ఎన్నుకొని ప్రశంస పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శిగా కెంపుల తుల్జారాం గారిని , జిల్లా ఉపాధ్యక్షులుగా రాములు గారిని, జిల్లా ఎరుకల యూత్ ప్రధాన కార్యదర్శిగా జగన్ గారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సారోళ్ల యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సార్ల రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, విట్టల్, రాములు ,జిల్లా కోశాధికారి మహేష్, రాష్ట్ర ఎరుకల యూత్ అధ్యక్షులు కుతాడి విశ్వనాథ్, జిల్లా ఎరుకల యూత్ అధ్యక్షులు సంతోష్ ,కుల పెద్దలు రిటైర్డ్ ఎస్సై అంజన్న, పోషన్న , మానయ్య, ప్రవీణ్ , బక్కన్న, శివన్న, నరేందర్, ఎరుకల కులస్తులు, యువకులు, బంధుమిత్రులు పాల్గొని, నూతనంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు, నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# క్షేత్ర దినోత్సవ సమావేశం...



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం కప్పాడ్ గ్రామంలో జాతీయ ఆహార భద్రతా పథకం కింద వ్యవసాయ శాఖ నిర్వహించిన రబీ సీజన్‌కు పంపిణీ చేసిన విత్తనాలకు సంబంధించి శనగ రైతులతో క్షేత్ర దినోత్సవ సమావేశం జరిగింది. దీనిలో



భాగంగా రైతులకు ఎన్బెగ్-47 రకం గురించి అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ, రైతులకు మెరుగైన రకాలను నాటాలని సూచించారు; ఈ పంట ఎండు తెగులును తట్టుకుంటుంది మరియు ఎకరానికి 8-10 క్వింటాళ్లదిగుబడిని ఇస్తుంది . ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త స్వామి నేల సారవంతం గురించి వివరించారు. స్థానిక సర్పంచ్ కీర్తన ప్రభాకర్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, వ్యవసాయ విస్తరణ అధికారి హరికృష్ణ నందప్ప, పోలీసు మల్లప్ప, షేక్ ఖాజా, సురేష్, రమేష్, లక్ష్మారెడ్డి, సందీప్, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు కూల్చివేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## కూల్చివేతకు కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి- న్యాలపట్ల రాజు



**కరీంనగర్, నేటిధాత్రి:** 58వ డివిజన్ లోనిబోయవాడకు చెందిన నిరుపేద అయిన లైన్ మంగ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని దీనిని నిర్మిస్తున్న సమయంలో ప్రహరీ గోడను ప్రజా ప్రతినిధుల అండ దండల తో మునిసిపల్ అధికారులు కూల్చి వేశారని ఇది దుర్మార్గమైన చర్య అని బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని న్యాలపట్ల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున కూల్చిన ప్రహరీ గోడను సిపిఐ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా న్యాలపట్ల రాజు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో నాయకులు మారారు తప్ప ప్రజల జీవన ప్రమాణాలు మారలేదని పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే కూడా భరించలేని స్థితిలో ప్రజా ప్రతినిధులు ఉండడం సిగ్గుచేటు అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటున్న మహిళకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా డిఆర్ ఎఫ్ సిబ్బంది వచ్చి గోడను అన్యాయంగా కూల్చివేశారని నగరంలో అధికారుల అవినీతికి అంతులేకుండా పోతుందని పేదవాడికి ఒక న్యాయం ఉన్నవాడికి ఒక న్యాయంగా అధికారులు వ్యవరిహరిస్తున్నారని అధికారుల తీరు చాలా దుర్మార్గంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసంఘటన వెనుక బిజెపి నేతలు హస్తము ఉన్నట్లు అనుమానాలు వస్తున్నాయని గతంలో కూడా బిఆర్ఎస్ నాయకులు ఇలా చేస్తే నగరంలో ప్రజలు ఛీకొట్టారని అది బిజెపి నాయకులు గుర్తు పెట్టుకోవాలన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని నాయకులు పేదలపై దౌర్జన్యం చేస్తుంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఒక బడా వ్యాపారవేత కోసం ఓకార్పోరేటర్ ఆస్థలాన్ని అమ్మమని ఒత్తిడి చేయడంతో సదరు కుటుంబం అమ్మకుండా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటుందనే నేపంతో గోడను కూల్చివేయడం నీచమైన చర్య అన్నారు. భూయజమాని వెంటనే కూల్చిన ప్రహరీ గోడ నిర్మించి ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన పేదల పక్షాన చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బాధితురాలు లైన్ మంగా, లైన్ మల్లేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద బీసీ నాయకుల నివాళులు..



**తిరుపతి, నేటిధాత్రి:** సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా స్థానిక బీసీ నాయకులు ఘన నివాళులర్పించారని బీసీ నాయకులు జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం స్థానిక మహిళ యూనివర్సిటీ వద్ద నూతనంగా నిర్మించిన సావిత్రిబాయి పూలే విగ్రహానికి తిరుపతి బీసీ నాయకులు అందరూ కలిసి గజమానులు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా బీసీ నాయకులు అందరూ కలిసి సావిత్రిబాయి పూలే విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం, వైఎస్ఆర్సీపీ బీసీ నాయకులు సాకం ప్రభాకర్, తదితర బీసీ నాయకులు అందరూ కలిసి గజమాలను వేసి జై బీసీ జై జై బీసీ అనే నినాదాలతో ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా మహిళలకు విద్యా అవసరమని గుర్తించి వారికి విద్యను నేర్పించిన గురువు సమాజంలో స్త్రీకి చదువుతోపాటు సముచిత స్థానం కల్పించాలని అనేక ఉద్యమాలు చేసి మహిళలకు ఇంటి నుంచి విముక్తి కల్పించిన సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని తిరుపతి బీసీ నాయకులు అందరూ కలిసి ఓ పండగ వాతావరణంలో విగ్రహం ఎదుట బీసీల ఐక్యతకై వారి అభివృద్ధికై కృషి చేయాలని జై జిబిసి జై జై బిసి అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, జగన్నాథం, అశోక్ సామ్రాట్, లక్ష్మయ్య, శాకం ప్రభాకర్ ,కరాటే చంద్ర, అశోక్, మధు, కొండా రామారావు, జ్ఞాన శేఖర్, విడగొట్టి రమణ, శంకర, తిరుపతి బీసీ కుల నాయకులు పాల్గొనడం జరిగిందన్నారు..




●సిర్గాపూర్‌లో భూ కబ్జాదారులకు సీఐ వెంకట్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్...

●అమాయకుల భూములపై కన్నేస్తే కఠిన చర్యలు!

●రియల్ మాఫియాపై ఉక్కుపాదం...నారాయణఖేడ్ సీఐ వెంకట్ రెడ్డికి ప్రజల సెల్యూట్

# శభాష్ పోలీస్

నారాయణఖేడ్, నేటిధాత్రి:

నేటి రోజుల్లో భూముల కబ్జాలు, రియల్ ఎస్టేట్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. అనేక సందర్భాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌లకు వెళ్లి ఫిర్యాదులు చేసినా సరైన స్పందన లభించని పరిస్థితులు కనిపిస్తున్నాయి. అయితే నారాయణఖేడ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి మాత్రం అలాంటి పరిస్థితులకు భిన్నంగా ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి స్పందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా భావిస్తూ రియల్ ఎస్టేట్ మోసాలపై కఠినంగా వ్యవహరిస్తున్న ఆయన చర్యలు ప్రశంసనీయం. సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ ప్రాంతాల్లో స్వయంగా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించడం విశేషం. భూములు కొనుగోలు చేసే ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలని ప్రజలకు సూచిస్తూ అప్రమత్తం చేస్తున్నారు.

ప్రజలు మోసపోకుండా ఉండేందుకు ఆయా గ్రామాల్లో సూచనా బోర్డులను ఏర్పాటు చేయించడం కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన విషయం. భూముల కబ్జాలకు గురైన బాధితుల ఫిర్యాదులను స్వీకరించి వెంటనే స్పందించడం ద్వారా ఆయన ప్రజల్లో నమ్మకం కలిగిస్తున్నారు.

## అవగాహనతోనే మోసాలకు చెక్

కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, అసలు మోసం జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయడంలో సీఐ వెంకట్ రెడ్డి వినూత్న శైలిని అవలంబిస్తున్నారు. సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ వంటి మారుమూల ప్రాంతాల్లో పర్యటించి, భూముల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. వివాదాస్పద భూములు లేదా అనుమతులు లేని లేఅవుట్ల వద్ద స్పష్టమైన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయిస్తూ, కొనుగోలుదారులు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

## వెంటనే స్పందన.. తక్షణ చర్యలు

సాధారణంగా భూ వివాదాలంటే సివిల్ కోర్టుల చుట్టూ తిరగాలని పోలీసులు తప్పించుకుం టుంటారనే విమర్శలు ఉన్నాయి. కానీ, నారాయణఖేడ్ సీఐ ఆ విమర్శలకు తావులేకుండా, భూ కబ్జాల వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి, బాధితుల ఫిర్యాదులను స్వీకరించి నిష్పక్షపాతంగా విచారణ జరుపుతున్నారు. రౌడీయిజం చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతలను కాపాడుతున్నారు.

ముఖ్య సూచన: భూములు కొనేటప్పుడు భూభారతి పోర్టల్‌లో రికార్డులను తనిఖీ చేయాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని సీఐ వెంకట్ రెడ్డి ప్రజలను కోరుతున్నారు.

## ప్రశంసల జల్లు:

"పోలీస్ అంటే భయం కాదు.. భరోసా" అని సీఐ వెంకట్ రెడ్డి నిరూపిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. "మా గ్రామంలో భూ సమస్యపై మేము ఫిర్యాదు చేయగానే సీఐ గారు స్వయంగా స్పందించారు. ఇలాంటి అధికారులు ఉండటం మా అదృష్టం" అని బాధితులు కొనియాడుతున్నారు. బాధ్యతాయుతమైన అధికారిగా ఆయన చేస్తున్న కృషితో ప్రస్తుతం నారాయణఖేడ్ సర్కిల్ వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ మోసగాళ్ల ఆగడాలు తగ్గుముఖం పట్టాయి.

- సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు
- రంగుల బ్రోచర్లు, ప్రకటనల మాయలో పడవద్దు
- తక్కువ ధరల ఆఫర్లపై అప్రమత్తంగా ఉండాలి
- గ్రామాల్లో సూచనా బోర్డులు ఏర్పాటు చేసి హెచ్చరికలు
- అమాయక ప్రజలు మోసపోకుండా హెచ్చరికలు
- భూమి కొనుగోలు ముందు పూర్తి వివరాలు తెలుసుకోవాలి
- పత్రాలు, సర్వే నంబర్లు తప్పనిసరిగా పరిశీలించాలి
- రిజిస్ట్రేషన్ ముందు న్యాయ నిపుణుల సలహా అవసరం
- ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపు
- మోసపోతే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందిస్తున్న సీఐ వెంకట్ రెడ్డి
- భూముల కబ్జాలపై ఫిర్యాదులు స్వీకరించి చర్యలు
- మోసాలకు పాల్పడే దళారులపై కఠిన చర్యలు
- అనుమానాస్పద రియల్ ఎస్టేట్ వ్యాపారులపై నిఘా
- బాధితులకు అండగా నిలుస్తున్న నారాయణఖేడ్ పోలీసులు
- అక్రమాలపై కఠినంగా వ్యవహరిస్తున్న సీఐ
- అక్రమ వెంచర్లపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్రంలో ఇలాంటి బాధ్యతగల పోలీస్ అధికారులు ఎంతమంది?
- ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం
- మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- నారాయణఖేడ్ పోలీసులకు ప్రజల ప్రశంసలు
- నిజాయితీగా పనిచేస్తున్న పోలీస్ అధికారికి శభాష్.

రాష్ట్రంలో ఇలాంటి బాధ్యతతో పనిచేసే పోలీస్ అధికారులు ఎంతమంది ఉన్నారనే చర్చ కూడా ప్రజల్లో వినిపిస్తోంది. ప్రజల కోసం నిజాయితీగా పనిచేస్తున్న నారాయణఖేడ్ సీఐ వెంకట్ రెడ్డికి స్థానికులు సెల్యూట్ చేస్తున్నారు.

"శభాష్ సీఐ వెంకట్ రెడ్డి... ఇలాంటి అధికారులు సమాజానికి ఆదర్శం" అని ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# "కోడి తల కొడుకు" సినిమా క్లైమాక్స్ షూటింగ్ పూర్తి



●పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్‌లో 50 శాతం చిత్రీకరణ

●తల్లి--కొడుకు అనుబంధం ప్రధానాంశంగా తెరకెక్కుతున్న చిత్రం

పర్వతగిరి, నేటిధాత్రి:

దర్శకుడు పార్థసారథి దర్శకత్వంలో రూపొందుతున్న "కోడి తల కొడుకు" చిత్రానికి ఇటీవల క్లైమాక్స్ షూటింగ్ విజయవంతంగా పూర్తైంది. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు పార్థసారథి తెలిపారు.

ఈ చిత్రం తల్లి-కొడుకు మధ్య ఉన్న అనుబంధం, ప్రేమ, కుటుంబ నేపథ్యంలో జరిగే సంఘటనలతో సాగుతుందని ఆయన పేర్కొన్నారు. కథలో చోటుచేసుకునే కొన్ని అనూహ్య మలుపులు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయని, అదిరిపోయే మాస్ డైలాగ్స్ మరియు భావోద్వేగ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని చెప్పారు.

ఈ చిత్రానికి కథానాయకుడు మరియు నిర్మాతగా సర్వర్ నాయుడు వ్యవహరిస్తూ ఎంతో కష్టపడి చిత్రాన్ని ముందుకు తీసుకెళ్లారని దర్శకుడు తెలిపారు. చిత్రంలో తల్లి పాత్రలో నటించిన జయలక్ష్మి, హీరో సర్వర్ నాయుడు గారు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.



ఈ చిత్రానికి కో డైరెక్టర్‌గా పసునూరి ప్రదీప్ మరియు రాహుల్ సినిమాటోగ్రఫీ అందించారు. సినిమాలో ముఖ్య పాత్రల్లో రమణి, దీప్తి, అలీ, విజయ్, సీతారామ శాస్త్రి, కలీల్, హరికృష్ణ, ప్రభాకర్, రామ్ మూర్తి తదితరులు నటించారు.

చిత్రీకరణలో సుమారు 50 శాతం పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి సహకరించిన అన్నారం గ్రామ ప్రజలకు దర్శకుడు పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ చిత్ర నిర్మాణ సమయంలో అక్కడి ప్రజలతో ఏర్పడిన అనుబంధం తన జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకంగా నిలిచిపోతుందని, తమకు సహకరించిన స్నేహితులు, చిన్నపిల్లలు, పెద్దలు అందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు దర్శకుడు పార్థసారథి

# భూ ఆక్రమణలపై పిడి యాక్ట్ ఏమయ్యింది

విజయవాడ, నేటిధాత్రి:

అతి పెద్ద భూ దురాక్రణదారు ప్రభుత్వమేనని సిపిఎం విమర్శించింది. ప్రభుత్వ, పేదల భూములాక్రమించిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. భూ అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ పెడతామని హెచ్చరించిన ముఖ్యమంత్రి భూ దురాక్రమణలకు పాల్పడిన పెత్తందార్లు, కార్పొరేట్లు, ప్రజా ప్రతినిధులపై చర్య తీసుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ' మీ భూమి మీ హక్కు అంటున్న చంద్రబాబు నాయుడు గారు ఆచరణలో 'మీ భూమి మా హక్కు ' అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. అవసరం వున్నా లేకున్నా అభివృద్ధి జపం చేస్తూ వేలాది ఎకరాలను రైతుల నుండి వారి ఇష్టా ఇష్టాలతో నిమిత్తం లేకుండా సర్కార్ బలవంతంగా గుంజుకుంటున్నదని ధ్వజమెత్తారు. ప్రశ్నించిన వారిపై పీడీ యాక్ట్ పెడుతున్నారని అన్నారు. తప్పుడు కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. రైతులను, కూలీలను, ఉత్పత్తిదారులను బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే ? ఈ నిరంకుశ పద్ధతులకు స్వస్తి చెప్పి దురాక్రమణకు పాల్పడుతున్న బడా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. విశాఖ గీతం యూనివర్సిటీ యాజమాన్యం ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా ఏమి చర్యలు తీసుకున్నారు ? అని ప్రశ్నించారు. కానీ రైతుల భూముల కోసం పోరాడుతున్న అప్పలరాజును పిడియాక్టు కింద జైలుకు పంపించిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిది అని మండిపడ్డారు. ఇలాంటివి చాలా ఉదారణలున్నాయని తెలిపారు. పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పిస్తామని నమ్మబలికి ఏళ్ళ గడుస్తున్నా పరిశ్రమలు పెట్టకుండా భూములను తాకట్టు పెట్టి బ్యాంకు రుణాలు తీసుకొని ఎగ్గొట్టినవారు, పరిశ్రమలు పెట్టకుండా రియల్ ఎస్టేటుకు మళ్లించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతర భూస్వాములు అధికారులతో కుమ్మక్కై అక్రమంగా భూములు తమ స్వాధీనంలో పెట్టుకున్నారని ఆరోపించారు. గిరిజన పేదలకు న్యాయం దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నలభై యాభై సంవత్సరాలుగా దళితులు తదితర నిరుపేదలు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను పెత్తందార్లు లాగేసుకున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదల భూ హక్కులను గుర్తించడం లేదు అని చెప్పారు. రొయ్యలు, చేపల



చెరువులకు బినామీగా అసైన్డ్ భూములు మారిపోయా యన్నారు. దీర్ఘకాలంగా 22 ఏ కింద పేద, మధ్య తరగతి రైతుల భూములను వివాదంగా మార్చిన వాటిపై అధికారుల చుట్టూ కాళ్లరిగేటట్లు తిరుగుతున్నా పరిష్కారం కావడం లేదని వివరించారు. ఏడాదిలోగా పరిష్కరిస్తామని వాగ్దానం చేసిన చంద్రబాబు ప్రభుత్వం రెండేండ్లయినా పరిష్కరించడంలో విఫలమైందని, ఇప్పుడు మళ్లీ ఇంకో సంవత్సరం అంటున్నారు? దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి జూన్‌లోగా పరిష్కరించాలని సిపిఐ(యం) కోరుతున్న దని వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# ఇరిగేషన్ రంగానికి ప్రభుత్వం పెద్దపీట



●ప్రధాన సాగునీటి ప్రాజెక్టులు సత్వరం పూర్తి

●ప్రణాళికా బద్ధంగా పనులు సాగుతున్నాయి

●పోలవరం పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

పోలవరం, నేటిధాత్రి:

పోలవరం సహా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల్లోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులను క్రమపద్ధతిలో పూర్తి చేసేలా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసిందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మంగళవారం పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇరిగేషన్ రంగానికి గతంలోనూ, ప్రస్తుతం కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ప్రాజెక్టులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రాజెక్టుల నిర్మాణ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో కీలకమైన డయాఫ్రం వాల్ ధ్వంసం కావడంతో, నాణ్యత, ప్రజా భద్రత దఅష్ట్యా కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) డిజైన్స్ ప్రకారం పోలవరం పనులు జరుగుతున్నాయని, అంతర్జాతీయ నిపుణుల ప్యానల్ సూచనలు పాటిస్తూ నిర్మాణం కొనసాగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ప్రతిరోజూ డిజైన్ల ప్రకారం జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తోందని, పనుల పురోగతిని కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నామని చెప్పారు. కొత్త డయాఫ్రం వాల్ మొత్తం 1372 మీటర్లకు గానూ ఇప్పటికే 1300 మీటర్లు పూర్తయ్యాయని, ఈ నెలాఖరుకల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ఈసిఆర్ఎఫ్ డ్యాం నిర్మాణ ప్రాంతంలో నేలను గట్టిపరచే వైబ్రో కాంప్యాక్షన్ పనులు పూర్తి చేశామని, ఈ ఏడాది జూన్ నాటికి కుడి, ఎడమ కాలువల అనుసంధాన పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల విషయమై 2016లో చంద్రబాబు ప్రభుత్వం రూ.700 కోట్లు పంపిణీ చేయగా, కూటమి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత రెండు దఫాలుగా రూ.1900 కోట్లు అందించిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణంపై వస్తున్న సూచనలు, సలహాలు, విమర్శలను ప్రభుత్వం స్వాగతిస్తుందని మంత్రి చెప్పారు. అయితే ప్రాజెక్టు నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.

# పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు రద్దు

అమరావతి, నేటిధాత్రి:

జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మార్పులు చేపట్టినట్లు పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. ఈ నెల 14వ తేదీన పిఠాపురంలో జరగప తలపెట్టిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎండల తీవ్రత కారణంగా పిఠాపురం ఆవిర్భావ సభను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కళ్యాణ్ వివరించారు. ఈసారి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఉమ్మడి జిల్లా, నగరం, మండల కేంద్రం, పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. మార్చి 14 జనసైనికులకు, వీర మహిళలకు, పార్టీ నాయకులకు పండగ లాంటి రోజని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అన్నారు. పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని జనసైనికులు, వీర మహిళలు, నాయకులు, ఉద్యమ సభ్యత్వం పొందినవారి సమక్షంలో ఎగురవేయాలని సూచించారు. పార్టీ సైద్ధాంతిక బలం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఏ విధంగా ముందుకు వెళ్తుందో పార్టీ శ్రేణులకు, ప్రజలకు వివరించాలన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని జనసేన అధినేత పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, ఆహార వితరణ, పర్యావరణ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించాలని పవన్ సూచించారు. ఎండల తీవ్రత నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని మార్చినట్లు జనసేన అధినేత తెలిపారు. ఈ దఫా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయిలో పిఠాపురంలో నిర్వహించాలని తొలుత నిర్ణయించామని.. వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉంటాయనే రిపోర్టులను పరిగణనలోకి తీసుకుని.. అందుకు అనుగుణంగా వేడుకల నిర్వహణ స్వరూపాన్ని మార్చామని వివరించారు. ఆవిర్భావ వేడుకలను రాష్ట్ర స్థాయి కార్యక్రమంగా కాకుండా జిల్లా, సిటీ, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కార్యకర్తల్లో ఉన్న ఉత్సాహాన్ని కొనసాగించేలా ఎక్కడికక్కడ స్థానికంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

# ఏపీలో పర్యాటక అభివృద్ధికి అవకాశాలు

ముంబై, నేటిధాత్రి:

ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, 2024-29 నూతన పర్యాటక పాలసీ ద్వారా ఇన్వెస్టర్లకు రాయితీలు కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కులు, వాటర్ ఫ్రంట్ అట్రాక్షన్స్, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘ తీరప్రాంతం, గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.. పర్యాటక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

ముంబైలో 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్ మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్(ఐఏఏపీఐ) ఎక్స్ పోలో పర్యటకశాక మంత్రి కందుల దుర్గేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏపీలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు, వాటర్ పార్కులు, అడ్వెంచర్ జోన్‌ల ఏర్పాటుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. ఏపీలో వినోద రంగాన్ని అభివృద్ధి చేయడానికి అనువైన వాతావరణం ఉందన్నారు. విమానాశ్రయాల విస్తరణ, మెరుగైన రవాణా సౌకర్యాలు, పెరుగుతున్న పట్టణీకరణ వంటివి రాష్ట్రాన్ని పెట్టుబడులకు అత్యంత అనువైన ప్రాంతంగా మార్చాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ దార్శనికతతో 'స్వర్ణాంధ్ర పర్యాటక విజన్ 2047'ను రూపొందించామని మంత్రి దుర్గేశ్ చెప్పారు. హోటళ్లు, థీమ్ పార్కులు, రిసార్టుల కోసం భూమి కేటాయింపు పక్రియను సరళతరం చేస్తూ.. దేశంలోనే మొదటిసారిగా ఈ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన ప్రకటించారు. రూ.50 కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే వారికి ఎస్ఐపీబీ ద్వారా భూమి కేటాయింపులు జరుగుతాయని మంత్రి దుర్గేశ్ తెలిపారు. గత ఏడాది 102 ఒప్పందాల ద్వారా రూ.18,448 కోట్ల పర్యాటక పెట్టుబడులను ఆకర్షించామని వెల్లడించారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో భారీ మెగా

అమ్యూజ్‌మెంట్ పార్కుల పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. అమరావతి గ్రీన్‌ఫీల్డ్ రాజధానిగా అద్భుత అవకాశాలను కలిగి ఉందన్నారు. విశాఖపట్నం ప్రీమియర్ కోస్టల్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. తిరుపతిలో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌కు అనువైన ప్రాంతమని మంత్రి వివరించారు. టైర్-2, టైర్-3 నగరాల్లో చిన్న తరహా అమ్యూజ్‌మెంట్ పార్కులు తక్కువ పెట్టుబడితో త్వరగా



పూర్తయ్యే అవకాశం ఉందని, త్వరితగతిన రాబడిని అందిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ పర్యాటక రంగం కొత్త శకంలోకి ప్రవేశిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వ సంస్కరణలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారుల అనుకూల విధానాలు విజయానికి బాటలు వేస్తాయని ఇన్వెస్టర్లకు మంత్రి దుర్గేశ్ పిలుపునిచ్చారు. వినోద రంగంలో నూతన ఆవిష్కరణలు, వేలాది ఉద్యోగాల సృష్టికి రాష్ట్రం అండగా ఉంటుందన్నారు. రేపటి ఉజ్వల పర్యాటక భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావాలని ఇన్వెస్టర్లను ఆహ్వానించారు. సృజనాత్మకతకు, ఇంజనీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమైన ఈ ప్రతిష్టాత్మక సదస్సులో పాల్గొనడం తన అదృష్టమన్నారు మంత్రి. వినోద రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న దార్శనికులకు ఇది ఒక అద్భుతమైన వేదిక అని

●విస్తారమైన సముద్రతీరం, సహజ వనరులు ఉన్నాయి

●పెట్టుబడులు పెట్టడానికి రండి

●ముంబైలో జరిగిన ఎక్స్‌పోలో మంత్రి కందుల దుర్గేశ్ పిలుపు

చెప్పుకొచ్చారు. ఏపీలో అంతర్జాతీయ స్థాయి థీమ్ పార్కుల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. ఏపీలో పర్యాటక ప్రాంతాల్లో అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీని పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఆధునిక పర్యాటక రంగంలో అమ్యూజ్‌మెంట్, థీమ్ పార్కులు కీలక స్తంభాలుగా ఎదిగాయన్నారు. నేటి కాలంలో కుటుంబాలు వినూత్న అనుభూతుల కోసం, యువత సాహస క్రీడల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఐఏఏపీఐ గత కొన్ని దశాబ్దాలుగా భద్రతా ప్రమాణాలు, వృత్తిపరమైన శిక్షణ, ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉంటూ.. ఈ రంగాన్ని ముందుకు నడిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

ఊరతదేశంలో అమ్యూజ్‌మెంట్ రంగం ఏటా 15శాతం వృద్ధి సాధిస్తోందని మంత్రి తెలిపారు. 2030 నాటికి రూ.25,000 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశారు. ప్రస్తుతం దేశంలో సుమారు 300 అమ్యూజ్‌మెంట్ పార్కులు, 2,500 ఇండోర్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. 'ఏపీ పర్యాటకంలో పెట్టుబడులు పెట్టండి, భరోసా కల్పించే బాధ్యత మాది' అని ముంబై వేదికగా ఇన్వెస్టర్లను మంత్రి కందుల దుర్గేశ్ ఆహ్వానించారు.

# తిరుపతిలో భారీగా గంజాయి పట్టివేత

## 20 కిలో గంజాయితో ..నలుగురు వ్యక్తుల అరెస్ట్

తిరుపతి, నేటిధాత్రి:

తిరుపతిలో భారీగా గంజాయి పట్టుబడింది. కృష్ణా జిల్లా నుంచి నగరి నియోజకవర్గంలోని ఓజి కుప్పంకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో వడమాలపేట పోలీసులు తనిఖీలు నిర్వహించి దాదాపు 20 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కృష్ణా జిల్లాకు చెందిన కృష్ణారావు, భవాని.. నగరిలోని ఓజికుప్పం ప్రాంతానికి చెందిన శాంసన్, ఊర్విల్ ఉన్నారు. పోలీసులు వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవలి కాలంలో తిరుపతి, అన్నమయ్య జిల్లాల్లో తరచుగా గంజాయి పట్టుబడటం కలకలం



రేపుతోంది. మదనపల్లి ప్రాంతంలో 179 కేజీలు పట్టుబడగా.. మరికొన్ని ప్రాంతాల్లో చిన్న, పెద్ద మొత్తాల్లో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

# డ్రైనేజీలో పడి ఊపిరాడక వ్యక్తి మృతి

కాకినాడ, నేటిధాత్రి:

గుర్తు తెలియని వ్యక్తి డ్రైనేజీలో పడి ఊపిరాడక మరణించినట్లు తుని పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుని సీతారామ పురం వైయస్సార్ విగ్రహం వద్ద ఉన్న డ్రైనేజ్‌లో వ్యక్తి పడి ఊపిరాడక మరణించినట్లు నిర్ధారించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని తుని ఏరియా ఆసుపత్రిలో భద్రపరిచినట్లు సీఐ తెలిపారు. మృతుడి ఒంటిపై మెరూన్ కలర్ పువ్వులు కలవి ఫుల్ హ్యాండ్ షర్ట్, లైట్ కలర్ జీన్స్ ఫాంట్ ధరించి ఉన్నాడు. వయస్సు 45 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నాడు. మృతుల ఆచూకీ తెలిసినవారు ఫోన్ నెంబర్స్ .9440796572, 6281500904 సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ఈ ఆహారంతో అల్జీమర్స్ రిస్క్‌కు చెక్..!

వయసు పెరిగే కొద్దీ జ్ఞాపక శక్తి తగ్గడం, అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పు పెరగడం ఆందోళన రేకెత్తిస్తుంటుంది. అయితే ఆరోగ్యకర జీవనశైలి, సమతులాహారంతో అల్జీమర్స్ సహా పలు వ్యాధుల ముప్పును నివారించవచ్చు.

ఆరోగ్యకర ఆహారం మెదడు ఆరోగ్యాన్నీ పదిలంగా ఉంచుతుంది. కచ్చితంగా ఈ ఆహారంతో వ్యాధులను నియంత్రించవచ్చనే హామీ లేకునా నిర్ధిష్ట ఆహార పదార్ధాలతో అల్జీమర్స్ ముప్పును తగ్గించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇక అల్జీమర్స్‌తో పాటు శారీరక ఆరోగ్యానికి ఈ ఆహార పదార్ధాలను దైనందిన జీవితంలో భాగంగా చేసుకుంటే వయసు మీద పడే సమస్యను జాప్యం చేయడంతో పాటు దీర్ఘాయువు సొంతమవుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అల్జీమర్స్ ముప్పునకు చెక్ పెట్టాలంటే ఈ ఆహార పదార్ధాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



**ఫ్యాటీ ఫిష్ ,...బెర్రీస్‌జి..ఆకుకూరలు, కూరగాయలు...తృణధాన్యాలు, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ పసుపు...బీన్స్, చిక్కుడు ...ఆలివ్ ఆయిల్...డార్క్ చాక్లెట్**

# వర్కవుట్స్‌కు ముందు ఈ ఆహార పదార్ధాలు బెస్ట్..!

వ్యాయామానికి ముందు మీరు ఏం తీసుకున్నారనేది మీ వర్కవుట్ సామర్ధ్యం సహా పలు అంశాలపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేయరాదని, ఫిట్‌నెస్ లక్ష్యాలను అందుకోవాలంటే వర్కవుట్స్ ముందు ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలి. మంచి పోషకాహారం శరీరానికి ఉత్తేజం ఇవ్వడంతో పాటు వ్యాయామ సామర్ధ్యాన్ని కూడా పెంచుతుంది.

కండరాలు దెబ్బతినే ముప్పును కూడా ఇది నివారిస్తుంది. ప్రీ వర్కవుట్ స్నాక్స్‌లో ప్రొటీన్, కార్బోహైడ్రేట్లు, కొవ్వుల మధ్య సమతూకం పాటించాలి. వీటి మధ్య సరైన బ్యాలెన్స్ పాటిస్తే శరీరానికి శక్తి సమకూరడంతో పాటు కండరాలు వృద్ధి చెందుతాయి.

ప్రీ వర్కవుట్ స్నాక్స్ కోసం పీనట్ బటర్‌తో యాపిల్, దానిమ్మ ఇతర సీడ్స్‌తో కూడిన పెరుగు, సబ్జా గింజలతో కొబ్బరి నీళ్లు, బాయిల్డ్ ఎగ్స్, బ్లాక్ కాఫీ వంటివి తీసుకోవచ్చు. ఇక వ్యాయామానికి ముందు



షుగర్, షుగర్ అధికంగా ఉన్న ఫుడ్స్, నూనె పదార్ధాలు, ప్రొటీన్ షేక్స్ (వీటిని వర్కువట్స్ అనంతరం తీసుకోవచ్చు), డైరీ డ్రింక్స్, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్న ఆహార పదార్ధాలకు దూరంగా ఉండాలి.

# అరటి..ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో మేటి..!

బరువు పెరగాలనుకునేవారికి, ఆకలి తీర్చుకునేందుకు ఏ సమయంలోనైనా, ఎక్కడైనా సులభంగా తీసుకోదగిన అరటి పండు ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటి పండు ఆరోగ్యకరమే కాకుండా పోషకాల గనిగా శరీరానికి తక్షణ శక్తిని సమకూరుస్తుంది. ఇందులో శరీరానికి అవసరమైన విటమిన్లు, మినరల్స్ సహా రోగనిరోధక శక్తిని మెరుగుపరిచే విటమిన్ సీ, మెదడు పనితీరుకు అవసరమైన విటమిన్ బీ6 లభిస్తుంది. బీపీని నియంత్రించి, గుండె ఆరోగ్యానికి మేలు చేసే పొటాషియం ఉంటుంది. ఇక జీర్ణ సమస్యలతో ఇబ్బందులు పడే వారికి అరటి పండు దివ్యౌషధమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అరటిలో ఉండే ఫైబర్ జీర్ణక్రియ సాఫీగా సాగేలా చూడటంతో పాటు కడుపుబ్బరం, వికారాలను తగ్గిస్తుంది. అరటిలో ఉండే గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజసిద్ధమైన చక్కెరలు తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు వర్కవుట్స్‌కు ముందు, పర్ఫెక్ట్ స్నాక్‌గానూ ఈ వండర్ ఫ్రూట్ పనికొస్తుంది.



# వ్యాయామంతో తగ్గనున్న స్ట్రోక్ ముప్పు

మెదడుకు అకస్మాత్తుగా రక్త సరఫరాలో అడ్డంకులు ఏర్పడినప్పుడు స్ట్రోక్ ముప్పు తలెత్తుతుంది. రక్తసరఫరాలో బ్లాకేజ్ (ఇస్కిమిక్ స్ట్రోక్), బ్లీడింగ్ (హమరేజిక్ స్ట్రోక్) వంటి సమస్యలతో స్ట్రోక్ ముంచుకొస్తుంది. ఈ సందర్భాల్లో మెదడుకు ఆక్సిజన్, పోషకాల సరఫరా నిలిచిపోవడంతో మెదడు దెబ్బతినడం, మెదడు కణాలు దెబ్బతినడం జరుగుతుంది. స్ట్రోక్స్ ప్రాణాంతకమే కాకుండా దాని ప్రభావం మెదడు, శరీర అవయవాలపై తీవ్రంగా ఉంటుంది. ఇది స్ట్రోక్ ఎక్కడ తలెత్తింది, బ్రైన్ డ్యామేజ్ ఏ మేరకు జరిగిందనే దానిపై అది చూపే ప్రభావ తీవ్రత ఆధారపడి ఉంటుంది.

అయితే నిత్యం వ్యాయామం చేసేవారిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలతో పాటు స్ట్రోక్ ముప్పును కూడా నివారించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా మెదడు సహా శరీర భాగాలన్నింటికీ రక్తసరఫరా మెరుగుపడుతుంది. నిత్య వ్యాయామంతో స్ట్రోక్ ముప్పును తగ్గించే కారకాలను పరిశీలిస్తే..



**వ్యాయామంతో గుండె ఆరోగ్యం మెరుగు**
**బరువు నియంత్రణ**
**బీపీ నియంత్రణ**
**అదుపులో మధుమేహం**
**కొలెస్ట్రాల్ బ్యాలెన్స్**
**రక్త సరఫరా మెరుగుదల**
**వాపు ప్రక్రియకు చెక్**
**ఒత్తిడి మటుమాయం**
**నూతన కణాలతో రక్తసరఫరా మెరుగుదల**

# తినరో భాగ్యము.. తర్బూజ!

ఈ వేసవిలో కూడా ఎండలు మండుతాయని వాతావరణ శాఖ అంచనాలు వేస్తున్నది. ఇంకేముంది.. వ్యాపారులు పందిళ్లు వేసుకుని మరీ షర్బత్‌లు, పండ్లరసాల అమ్మకాలు మొదలుపెడతారు. ఎన్నున్నా చల్లదనానికి తర్బూజకు సాటివచ్చే పండు లేదు అంటారు పోషకాహార నిపుణులు. మనం 'ఆహా' అంటూ ఆరగిస్తున్న ఎర్రెర్రటి, తియ్యతియ్యటి తర్బూజ శతాబ్దాలుగా ఎన్నో మార్పులకు లోనైంది.

అధ్యయనాల ప్రకారం తర్బూజ మూలాలు ఆఫ్రికా ఖండంలో ఉన్నాయి. అక్కడినుంచి మధ్యధరా దేశాలకు, ఇతర ఐరోపా ఖండ దేశాలకు చేరుకుంది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో పెరిగే సిట్రన్ మెలన్‌లను ఇప్పటి తర్బూజకు పూర్వీకులుగా భావిస్తున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో దొరికే ఎగుసి మెలన్ మరో ప్రసిద్ధి తర్బూజ రకం. అయితే అక్కడి ప్రజలు పండు కోసం కాకుండా, విత్తనాల నిమిత్తం సాగుచేయడం ఆసక్తికరం. కాకపోతే తర్బూజ వన్య రకాలు కొంచెం చేదుగా ఉంటాయి. మళ్లీ తినబుద్ధికాదు. ఇంకొన్నేమో చప్పచప్పగా ఉంటాయి. అయినా సరే, ఆఫ్రికా ప్రజలు వీటి సాగును వదిలిపెట్టలేదు. నీళ్లు దొరకని సమయంలో భద్రంగా దాచుకున్న తర్బూజ రసాన్ని తాగి దాహార్తి తీర్చుకునేవారు. తర్వాత కాలంలో ఎంపికచేసిన కాయల విత్తనాలను సేకరించి.. ఇప్పుడు మనం తింటున్న తియ్యటి పండ్లుగా రూపాంతరం చెందించారు.

## వేల ఏండ్ల చరిత్ర..

ఈజిప్టు ప్రజలు తర్బూజను నాలుగువేల ఏండ్లకిందనే సాగు చేసినట్టు అక్కడి ప్రాచీన సమాధుల మీదున్న చిత్రాల్ని బట్టి తెలుస్తున్నాయి. అంతేకాదు సమాధుల్లో కూడా తర్బూజ ఆనవాళ్లు కనిపించాయి. మరణానంతర జీవిత ప్రయాణంలో తమ పూర్వీకులు దాహం తీర్చుకోడానికి పనికొస్తాయని అప్పటి ప్రజలు నమ్మేవాళ్లు. గ్రీకులు తర్బూజను 'పెపాన్' అని పిలుస్తారు. చిన్నపిల్లలకు గుండెపోటు వస్తే తర్బూజ తొక్కలను తల మీద ఉంచి చికిత్స చేసేవాళ్లు. గ్రీకులు తర్బూజను శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే ఆహారంగా పరిగణించేవాళ్లు. ఈ విషయాన్ని ఇటలీకి చెందిన ప్లీని ది ఎల్డర్ తన 'హిస్టోరియా నేచురాలిస్' అనే పుస్తకంలో ప్రస్తావించాడు. తర్బూజ తెచ్చిన తగువు.. చల్లదనాన్ని ఇచ్చే తర్బూజ కేంద్రంగా రాజకీయాలు నడిచాయంటే మనం నమ్మలేం. 1856లో జరిగిన 'తర్బూజ దొమ్మీ' (వాటర్‌మెలన్ రాయట్) దీనికి మంచి ఉదాహరణగా నిలుస్తుంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోని కాలిఫోర్నియా నుంచి బయల్దేరిన ఓ రైలు ఆ ఏడాది ఏప్రిల్ 15న మధ్య అమెరికా దేశం పనామా రాజధానికి చేరుకుంది. ఇక్కడ దిగిన ప్రయాణికుల్లో ఒకరు దగ్గర్లో ఉన్న పండ్ల దుకాణానికి వెళ్లారు. ఓ తర్బూజ ముక్క తీసుకున్నారు. కానీ, డబ్బులు చెల్లించడానికి ససేమిరా అన్నారు. వ్యాపారి డబ్బులు అడగటంతో.. ఆ అమెరికా ప్రయాణికుడు తుపాకీ తీశాడు. వ్యాపారి ఆవేశంగా తన దగ్గరున్న కత్తితో దాడికి వెళ్లాడు. ఈ సంఘటన చివరికి స్థానికులు, అమెరికన్ ప్రయాణికుల గొడవగా మారిపోయింది. ఈ ఘర్షణలో కొందరు మరణించారు, ఇంకొంతమంది గాయాలపాలయ్యారు.

## పాలస్తీనా పతాకంపైనా

%పాలస్తీనా ప్రజలకు తర్బూజ ఓ స్ఫూర్తినిచ్చే శక్తిమంతమైన చిహ్నం.



ఇజ్రాయెల్- హమాస్ యుద్ధాల్లో తర్బూజ ఓ రాజకీయ సాధనంగా మారింది. పశ్చిమ ఆసియా దేశం ఇజ్రాయెల్ 1967లో పాలస్తీనాకు చెందిన వెస్ట్‌బ్యాంక్, గాజా ప్రాంతాలను అదుపులోకి తెచ్చుకుంది. ఆ ప్రాంతాల్లో ప్రజలు పాలస్తీనా జెండా ఎగరేయకుండా నిషేధం విధించింది. దీంతో పాలస్తీనా ప్రజలు తమ జెండా రంగులైన ఎరుపు, నలుపు, తెలుపు, ఆకు పచ్చకు దగ్గరగా ఉండే తర్బూజ చిత్రాన్ని జెండాగా ఉపయోగించారు. ఇప్పుడు హమాస్-ఇజ్రాయెల్ దాడుల సందర్భంగా సోషల్ మీడియాలో 'తర్బూజ' పాలస్తీనాకు సంకేతంగా చక్కర్లు కొడుతున్నది. ఇలా, ఎన్నో పోషకాలతో నిండిన తర్బూజ చరిత్రపైనా తనదైన ముద్ర వేసింది.

## అనేక పోషకాలు

**తర్బూజలో 92 శాతం నీరే ఉంటుంది. పండుగా తిన్నా, జూస్ తాగినా తాజాదనాన్ని, ఉత్తేజాన్ని ఇస్తుంది.**

**విటమిన్-ఎ, సి పుష్కలంగా ఉంటాయి. రోగ నిరోధక శక్తిని, కంటిచూపును మెరుగుపరుస్తాయి. మంచి పోషణను అందిస్తాయి.**

**ఇందులో ఉండే లైకోపీన్ ఆరోగ్యకర కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.**

**తియ్యగా ఉన్నప్పటికీ తర్బూజలో క్యాలరీలు, కొవ్వులు తక్కువ. కాబట్టి బరువు, ఇతర సమస్యలను పట్టించుకోకుండా తినేయొచ్చు.**

**జీర్ణవ్యవస్థకు మేలుచేస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.**

**హైడ్రేటింగ్ గుణాలు ఉంటాయి కాబట్టి, తర్బూజ చర్మం ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**కొన్ని అధ్యయనాలు ఇది క్యాన్సర్‌ను నివారించగలదని పేర్కొన్నాయి. తర్బూజ శక్తి సామర్థ్యాలపై మరిన్ని అధ్యయనాలు జరుగుతున్నాయి.**

# ఈ ఆహారంతో ఫ్యాటీ లివర్ ముప్పునకు చెక్



ఆధునిక జీవనశైలితో మద్యం సేవించే వారితో పాటు మద్యం తీసుకోని వారిలోనూ (నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్) ఫ్యాటీ లివర్ సమస్య పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోంది. లివర్‌లో అధికంగా కొవ్వు పేరుకుపోవడం ద్వారా ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ పరిస్థితి నివారించడం, నియంత్రించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది.

ఫ్యాటీ లివర్ వ్యాధి ముప్పును తగ్గించేందుకు ఆరోగ్యకర ఆహారాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఆహారంలో ముఖ్యంగా పాలకూర వంటి యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సీ వంటి విటమిన్స్, మెగ్నీషియం వంటి మినరల్స్ అధికంగా ఉండే ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి.

ఇవి లివర్‌లో ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను నియంత్రిస్తాయి. ఇక ఒమేగా 3 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉండే సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ వంటి ఫ్యాటీ ఫిష్‌లు లివర్‌లో ఫ్యాట్ లెవెల్స్, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఒమెగా 3 ఆమ్లాలు గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇక ఒలెరుపిన్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ కూడా లివర్ ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. ఇక ఈ పది ఆహారాలను డిన్నర్‌లో తీసుకోవడం ద్వారా ఫ్యాటీ లివర్‌ను నియంత్రించవచ్చు..

**ఆకుకూరలు ఫ్యాటీ ఫిష్ ఆలివ్ ఆయిల్ నట్స్, సీడ్స్ అవకాడో వెల్లుల్లి బెర్రీస్‌జి గ్రీన్ టీ పసుపు తృణధాన్యాలు**

# ఫోలేట్.. తీసుకుంటున్నారా?

ఫోలేట్‌ను విటమిన్ బి9 అని కూడా పిలుస్తారు. రోజువారీ పనులు, గర్భిణిగా ఉన్న సమయంలో పిండం అభివృద్ధిచెందడంలో, తల్లి రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయులు తగినమోతాదులో ఉండటంలో ఫోలేట్ కీలకపాత్ర పోషిస్తుంది. ఇది తక్కువగా ఉంటే నాడులకు సంబంధించిన రుగ్మతలు వస్తాయి. మెదడు పనితీరు మందగిస్తుంది. ఫోలేట్ వివిధ ఆహార పదార్థాల నుంచి సహజంగానే లభిస్తుంది. ఇక విటమిన్ సప్లిమెంట్లు, ఫోర్టిఫైడ్ ఆహారాల్లో మాత్రం దీన్ని ఫోలిక్ యాసిడ్ రూపంలో జతచేస్తారు. అయితే, సహజమైన ఫోలేట్‌లా కృత్రిమ ఫోలిక్ యాసిడ్ శరీరంలో కలిసిపోదని కొందరి అభిప్రాయం.

కాబట్టి మనం తినే ఆహారంలోనే ఫోలేట్ ఎక్కువగా ఉన్నవాటిని ఎంచుకోవడం మంచిది. పాలకూర, తోటకూర, అవకాడో, పచ్చిబటాణీలు, బ్రసెల్స్ స్ప్రౌట్స్, బ్రకోలి, ఆవకూర, టమాటాలు, నారింజ, పల్లీలు, అంగూర్లు, పొప్పడి, అరటి పండ్లు, పచ్చసొనతో కూడిన గుడ్లు, జంతు మాంసంలో తినదగిన అవయవాలు (ఆర్గాన్ మీట్స్)



మొదలైన వాటిలో ఫోలేట్ దొరుకుతుంది. అయితే సేంద్రియమైనవి, హానికరమైన పురుగుమందుల అవశేషాలు లేని పదార్థాలు ఎంచుకోవాల్సి ఉంటుంది.



# దళితుల భూములకు దారేది?











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888

## అంజనా టౌన్‌షిప్ మూసేసిన దారి.

## జమ్మికుంటలో జగజ్జంత్రి భూ మాయాజాలం!

- దారి మూసి అంజనా అక్రమ దందా!
- దారి మూసి.. వరినాట్లేసి..

## అంజనా టౌన్ షిప్ కబ్జా కహానీ!





- అధికారులకు పట్టదు.. దళితుల గోడు వినరు?
- లోకా యుక్త ఆదేశాలు పాటించరు?
- మీడియాలో వార్తలు వస్తే నాలుగు రోజులు హడావుడి!
- అధికారులు వచ్చి హద్దులు పాతేస్తారు?
- యధావిధిగా నాలుగు రోజులకు వెంచర్ నిర్వాహకులు తొలగిస్తారు?
- అదేమిటని ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతారు?
- ప్రాణాలు తీస్తామని హెచ్చరిస్తుంటారు?
- దళితులకు న్యాయం చేసేదేవరు?
- రాజకీయ ముసుగులో అక్రమ దందా చేస్తుంటే అధికారులుచోద్యం చూస్తున్నారు?
- 103 సర్వే నంబర్ భూమిని టౌన్ షిప్ లో కలిపేసుకున్నారు?
- ప్లాట్లు చేసి అమ్మేసుకున్నారు.. దారి మూసి భూ దోపిడీ చేశారు?
- మూడేళ్లుగా అధికారులు పదే పదే హద్దులు పాతుతున్నారు?
- హద్దులు తొలగించిన వారి మీద కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు?
- ఎవరు ఎవరితో కుమ్మక్కు అవుతున్నారు?
- అంజనా టౌన్ షిప్ కు అనుమతి 9 ఎకరాల, 30 గుంటలు మాత్రమే.
- సర్వే నంబర్లు 94, 95,100 లో మాత్రమే అనుమతి వుంది?
- అందులో గ్రామ నక్షా బాట వుంది.
- అమాయకులను మోసం చేసి అంటగట్టారు!
- అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదు!
- తూ తూ మంత్రంగా ప్రకటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారు!




హైదరాబాద్, నేటిధాత్రి:

నమ్మకం ముసుగులో నాటకాలు, అమ్మకం ముసుగులో అరాచకాలు బాగా అలవాటు చేసుకుంటున్నారు. రియల్ వ్యాపారమంటేనే మోసం అని రుజువు చేస్తున్నారు. రాజకీయ నాయకులు మరీ దిగజారిపోతున్నారు. అక్రమ సంపాదనలకు తెగబడుతున్నారు. ఓ వైపు ప్రజా ప్రతినిధులై సేవ చేస్తామంటారు. ప్రజలకు కష్టం రాకుండా పాలిస్తామంటారు. కాని ప్రజలను వంచించే మోసాలు చేస్తున్నారు. రియల్ వ్యాపారాలు మొదలు పెట్టి జనానికే కుచ్చు టోపి పెడుతున్నారు. పైసా పైసా కూడబెట్టుకొని సొంతింటి కల నెరవేర్చుకుందానకునే పేదల జీవితాలతో ఆడుకుంటున్నారు. జీవిత కాలం ఆ కల నెరవేరకుండా చేస్తున్నారు. నమ్మకంగా సాగాల్సిన వ్యాపారంలో అవకతవకలు చేస్తున్నారు. నాయకుడని నమ్మినందుకు నట్టేట ముంచేస్తున్నారు. ఎన్నికల నాడు దళితులకు అండగావుంటామంటారు. వారికి రక్షణగా వుంటామని మాట ఇస్తారు. కాని గెలిచిన తర్వాత మొదట అన్యాయం ఆ దళితులకే చేస్తారు. ఆ దళితుల జీవితాలతోనే ఆడుకుంటుంటారు. రాజకీయాలలో ఓట్లు కొని గెలుస్తుంటారు. వ్యాపారాలు చేసి ప్రజలను మోసం చేసి కోట్లు కూడబెట్టుకుంటారు. ఒకప్పుడు వ్యాపారులే రియల్ వ్యాపారం సాగించేవారు. ఆ రియల్ వ్యాపారులు ప్రజలకు ఏదైనా అన్యాయం చేస్తే నాయకులు కాపాడుతుండేవారు. కాని ఇప్పుడు వ్యాపారులు కనుమరుగైపోయారు. నాయకులే వ్యాపారుల అవతారం ఎత్తుతున్నారు. న్యాయం చేయాల్సిన నాయకులే అన్యాయం చేస్తున్నారు. ప్రజలు తమ గోడును చెప్పుకునే దిక్కులేకుండా చేస్తున్నారు. ఒకప్పుడు అధికారులు తప్పు చేసినా నాయకులే కాపాడుతుండేవారు. ఇప్పుడు నాయకులే తప్పు చేస్తుంటే అధికారులు వెనకేసుకొస్తున్నారు. మొత్తం మీద అటు అధికారులు, ఇటు నాయకులు కలసి జనాన్ని నానా ఇబ్బందులు పెడుతున్నారు. పేద వారిని మాట లేకుండా చేస్తున్నారు. పేదల జీవితాలను చిదిమేస్తున్నారు. సరిగ్గా అలాంటిదే ఈ సంఘటన. నాయకులంటే అదికారులకు హడల్..అందుకే వారికే అండదండలు కల్పిస్తుంటారు. నాయకులకు ఇబ్బందులు రాకుండా కొమ్ము కాస్తుంటారు. ఇక్కడా అదే జరుగుతోంది. నాయకుడి సేవలో తరించేందుకు ఏకంగా మ్యాపులే అధికారులు మాయం చేశారంటే సామాన్యమైన విషయం కాదు. ప్రభుత్వ రికార్డులను కూడా మాయం చేసి, నాయకుడి వ్యాపారానికి అండగా నిలవడం జమ్మికుంటలో కలకలరం రేపుతోంది. కరీంనగర్‌కు చెందిన ఓ బడా నాయకుడు జమ్మికుంట శివారులో వున్న ధర్మారం పరిధిలో ఓ వెంచర్ ఏర్పాటు చేశారు. ఇంత వరకు బాగానే వుంది. ఆ వెంచర్ వుండాల్సింది కేవలం 9 ఎకరాల 30 గుంటలు మాత్రమే. ఆ సర్వేనెంబర్లు 94,95,100. కాని అదనంగా ఈ వెంచర్‌లోకి 103 సర్వే నెంబర్ వచ్చి చేరింది. ఇదెలా సాధ్యమైందో అధికారులే చెప్పాలి. ఈ వెంచర్ కోసం రిజిస్ట్రేషన్ జరిగింది మూడు సర్వేనెంబర్లే అయితే నాలుగో సర్వే నెంబర్ ఎలా చేరిందన్న దానిపై ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదు. కొంత మంది ఆ అక్రమ వెంచర్ మీద మూడేళ్లుగా ప్రజా పోరాటం చేస్తున్నారు. 103 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి. అందులో బాట వుంది. కొన్ని శతాబ్దాలుగా ఆ బాటను రైతులు వినియోగించుకుంటున్నారు. ఆ వెంచర్‌కు కొంత దూరంలో దళిత వాడ వుంది. ఆ వాడకు వెళ్లడానికి శతాబ్దాలుగా దళితులు ఆ బాటనే నడుస్తున్నారు. కాని వెంచర్ ముసుగులో ఆ బాటను అంజనా వెంచర్ నిర్వాహకులు మూసి వేశారు. ఇదేంటని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారు. భయపెడుతున్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అయినా కొంత మంది ధైర్యం చేసి లోకాయుక్తను ఆశ్రయించారు. అప్పుడు కదిలిన యంత్రాంగం రంగంలోకి దిగినట్లే దిగింది. హడావుడి చేసింది. మళ్లీ ఆ వెంచర్ పెద్దలకు వంత పాడింది. జనం ముందు ఒక మాట చెబుతున్నారు. నాయకుడికి మాటకు నో చెప్పకుండా వుంటున్నారు. గ్రామ నక్ష ప్రకారం వున్న భూమిని ఆక్రమించడమేమిటని అనేక మంది ప్రశ్నిస్తున్నా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా కావడం లేదు. పేదలకు న్యాయం చేయాలన్న సోయి రావడం లేదు. జనం ఒత్తిడిని తట్టుకోలేక, లోకాయుక్త ఆదేశాలతో ఒకటి రెండుసార్లు ఆ బాటకు అధికారులు హద్దులు పాతారు. కాని ఏం జరిగింది. అటు అధికారులు హద్దులు పాతడం, మరునాడు వెంచర్ నిర్వాహకులు వాటిని తొలగించడం కామనైపోయింది. ఆ బాట వుందన్న విషయాన్ని గతంలోనే అధికార గణం నిర్ధారణ చేసింది. 9 ఎకరాల్సిన వెంచర్‌లోకి 103 సర్వే నెంబర్‌ను కలిపేసుకొని 11 ఎకరాల 4 గుంటలు లేఅవుట్ పర్మిషన్ వుందని అబద్దాలు ప్రచారం చేశారు. అదికారులు కూడా ఆ వెంచర్ అధినేతతో చేతులు కలిపారన్న ఆరోపణలు అనేకం వున్నా స్పందన లేదు. విచిత్రమేమిటంటే అక్రమంగా ఆక్రమించిన 103 సర్వే నెంబర్ భూమిలో కూడా ఆ వెంచర్ నిర్వాహకులు ప్లాట్లు చేసి విక్రయించేశారు. అమాకులను మోసం చేశారు. దానిపై కొంత మంది సామాజిక కార్యకర్తలు పోరాటాలు చేస్తే జిల్లా కలెక్టర్ కదిలారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. 103 సర్వే నెంబర్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఇంటి నిర్మాణాలకు అవకాశంలేదని, మున్సిపల్ అధికారులు ఎలాంటి అనుమతులు జారీ చేయొద్దని ఆదేశాలు కూడా జారీ చేశారు. దాంతో బాట పోవడం తో గ్రామ ప్రజలు, ముఖ్యంగా దళితులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ భూమి అని తెలియక, వెంచర్ నిర్వాహకుల మోసానికి కొనుక్కున వారు బలయ్యారు. కష్టపడి సంపాదించుకున్న సొమ్ముతో ప్లాటు కొనుక్కుంటే ఇల్లు కట్టుకోవడానికి వీలులేకుండాపోయిందని వారు లబోదిబోమంటున్నారు. అయితే అది ఆషామాషీ నాయకుడు వేసిన వెంచర్ కాదు. ఆయన రాజకీయాల్లో పెద్ద నేత. జిల్లా రాజకీయాల్లో కీలక నేత. అందుకే ఆయనకు దళితుల దారిని మూసేయడం పెద్ద లెక్కకాలేదు. చట్టమంటే ఆయనకు భయం లేదు. అందుకే ఇంత దుర్మార్గానికి ఒడిగట్టారు. అసలు దారి మూసి దరిద్రపు దందా చేయాల్సిన అవసరం లేదు. కాని సొమ్మంటే ఎవరికి చేదు. అక్రమంగా లక్షలు వస్తున్నాయంటే ఎవరు ఊరుకుంటారు అన్నట్లే వుంది. ఆ నాయకుడి వ్యవహారం. వెంచర్ మధ్యలో ప్రభుత్వ భూమి వుందని, అది ప్రజలకు ఉపయోగపడే దారి అని తెలిసినా ఆక్రమించారంటే ఎంత జగజ్జంత్రీ నాయకుడో అర్ధం చేసుకోవచ్చు. నన్ను ఎదరించే ధైర్యం ఎవరికి వుందన్న అహం కూడా తోడు కావడంతో ఇదంతా జరుగుతోంది. అదికారులు , నాయకులు కలిస్తే ఎలా వుంటుందో ఈ వెంచర్‌ను చూస్తేనే అర్ధమౌతోంది. అసలు ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం ఒక ఎత్తైతే, దానిని ప్రైవేటు వ్యవసాయ భూమి అని వరి నాట్లు వేయడం మరీ విడ్డూరం. విచిత్రం. సామాజిక కార్యకర్తల ఒత్తిడి తట్టుకోలేక అధికారులు వచ్చినట్లు రావడం, వరి నాట్లు చూసి ఇప్పటికిప్పుడు చర్యలు తీసుకోలేమని వెళ్లిపోవడం అలవాటుగా మారింది. దళిత వాడకు వెళ్లే ప్రజలకు శాపమైంది. అసలు లోకాయుక్త ఆదేశాలను కూడా అదికారులు అమలు చేసే ధైర్యం చేయలేకపోతున్నారు. అయినా పోలీసు యంత్రాంగం ఏం చేస్తోంది? రెవిన్యూ యంత్రాంగం ఏం చేస్తోంది. గత ప్రభుత్వంలో పలుకుబడితో ప్రభుత్వ భూమిని కబ్జాపెట్టిన నాయకుడికి, ప్రజా ప్రభుత్వంలో కూడా ఎలా అండదండలు కొనసాగతున్నాయనేదానికి సమాధానం చెప్పే వారు లేరు. దళితులకు న్యాయం చేయాలని అడిగే నాయకుడు లేకుండాపోయారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఈ వ్యవహారాన్ని పట్టించుకోవడం లేదు. అదికారుల మీద ఒత్తిడి తేవడం లేదు. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన అంజనా టౌన్ షిప్‌లో భాగమని చూపిస్తున్న ప్రభుత్వ భూమికి సంబంధించి రెవిన్యూ అదికారులు, పోలీసు శాఖ ఎందుకు ఇంత వరకు బోర్డు ఏర్పాటు చేయడంలేదు. అది ప్రభుత్వ భూమి, ఎవరూ కొనుగోలు చేయొద్దని అదికారులు ఎందుకు హెచ్చరికలు జారీ చేయలేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన హద్దులు చెరిపేస్తే చట్ట పరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ప్రభుత్వం అధికారికంగా పాతిన హద్దులను చెరిపేసేంత ధైర్యం ఆ నాయకుడు ఎలా చేస్తున్నాడు? అధికారులు చేతులు కట్టుకొని చోద్యం ఎందుకు చూస్తున్నారు? ప్రజలకు అండగా నిలవాల్సిన అధికారులు ఏం సంకేతాలిస్తున్నారు? అమాయక ప్రజలకు తోడుగా నివాల్సిన అదికారులు టౌన్ నిర్వాహకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారు?

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999